సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శుక్రవారం | 7 | మార్చి | 2025 | పేజీలు : 20




## 16న స్టేషన్ ఘనపూర్ కు సీఎం రేవంత్ రెడ్డి

సీఎం చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



8 లో

- కాసులు కురిపిస్తున్న కలప దందా..!
- సిండికేట్ గా మారి కలప అక్రమ రవాణా
- రెచ్చిపోతున్న కలప వ్యాపారులు
- గుట్టుగా తరలింపు..కొరవడిన నిఘా
- అటవీ శాఖ అధికారుల తీరుపై విమర్శలు

# వృక్ష సంపదను కాపాడేదెవరు?






భీమదేవరపల్లి, మార్చి 06(మేజర్ న్యూస్ సూర్య): ప్రకృతిని, వృక్ష సంప దను కాపాడటానికి ప్రభుత్వం తీసుకొచ్చిన వాల్టా చట్టం అటవీ అధికారుల నిర్లక్ష్యం వలన భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా ఉల్టా అవుతోంది. హనుమ కొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో కలప అక్రమ దందా యథేచ్ఛగా సాగుతుంది. ఎల్కతుర్తి రేంజ్ లోని భీమదేవరపల్లి మండలంలో చీకటి పడితే చాలు మిగతా 3లో..

## కోనాపురం శివారులో ఘోర రోడ్డు ప్రమాదం

ఒకరు మృతి, ఇద్దరి పరిస్థితి విషమం



2 లో



## జాతర మార్గంలో... ప్రమాదకరంగా మలుపులు

- ఆదమరిస్తే ప్రమాదాల బారిన పడడం తప్పదు
- గుంతలు పూడ్చారు.. మలుపులు మరిచారు
- ప్రమాద హెచ్చరిక, సూచిక బోర్డులు కరువు
- నివారణ చర్యలు చేపట్టాలంటూ వాహనదారులు వేడుకోలు

6 లో

## రోడ్డు వెంట బొగ్గు పెళ్ళలు.. ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

బొగ్గు లారీలపై టార్పాలిన్లు కప్పకుండా నే రవాణా

ప్రధాన రహదారి వెంట పడుతున్న బొగ్గు పెళ్ళలు

పట్టించుకోని అధికారులు

2 లో



## తన సిబిల్ స్కోర్ పడిపోయిందని జీపి ట్రాక్టర్ ను తీసుకెళ్లిన మాజీ సర్పంచ్



2 లో

## హైనా దాడిలో దూడ మృతి



## ఎస్ఐ మందలించారని పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్యాయత్నం



2 లో

# రోడ్డు వెంట బొగ్గు పెళ్ళలు.. ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



గణపురం రూరల్,మార్చి 06 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని పరుశు రాంపల్లి సమీపంలో ఉన్న ఓసి త్రీ నుండి లారీల ద్వారా రవాణా చేసే బొగ్గు పెళ్ళలు రోడ్డుపై పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఓసి త్రీ ప్రధాన రహదారి నుండి మంజూర్ నగర్ వరకు రోడ్డుపై పలుచోట్ల భారీ సైజులో ఉన్న బొగ్గు పడుతుండడంతో ముఖ్యంగా ద్విచక్ర వాహన దారులు భయం నీడన ప్రయాణం చేయాల్సి వస్తుంది. ఈ రహదారి వెంట సింగరేణి కార్మికులు రాత్రి వేళల్లో విధులు పూర్తిచేసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఉంటుంది. రాత్రివేళ రోడ్డుపై ఉన్న బొగ్గు కనిపించకపోవడం వల్ల కార్మికులు ప్రమాదాల బారిన పడే పరిస్థితి కనిపిస్తుంది. లారీ యజమానులు బొగ్గు రవాణా చేసే సమయంలో లారీలో బొగ్గు నింపిన తర్వాత పై భాగంలో బలంగా ఉండే టార్పాలిన్ లను కట్టిన తర్వాతే రోడ్డుపైకి వెళ్లాల్సి ఉంటుంది. కానీ వారు పట్టించుకోకపోవడంతో రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ బొగ్గు పడుతుంది. ఈ విషయాన్ని సింగరేణి అధికారులు కూడా పట్టించుకోవడం లేదు. రోడ్డుపై బొగ్గు పడడం వల్ల ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని పరిసర గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



## పులి కాదు.. జంగ పిల్లి

### పాదముద్రలను పరిశీలించిన అటవీ శాఖ అధికారులు

### ఊపిరి పీల్చుకున్న రైతులు,గ్రామస్తులు



రేగొండ(కొత్తపల్లిగోరి),మార్చి 06,మేజర్ న్యూస్ (సూర్య) : కొత్తపల్లిగోరి మండల కేంద్రం శివారులోని బొక్కి చెరువు సమీపంలో రెండు రోజులుగా పెద్ద పులి సంచరిస్తున్నట్లు ఓ వీడియో వైరల్ అయిన విషయం విధితమే. దీంతో మండలానికి చెందిన రైతులు పొలాల దగ్గరికి పోవాలంటేనే భయాందోళనకు గురయ్యారు. కాగా మండల కేంద్రానికి చెందిన కొంత మంది రైతులు అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో ములుగు, భూపాలపల్లి డివిజన్ అటవీ శాఖ అధికారులు బొక్కి చెరువు సమీపంలోని ప్రాంతాన్ని పరిశీలించారు. వీడియోలో ఉన్నది పులి కాదు అడవి జంగ పిల్లి అని నిర్ధారించారు.వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రంలోని బొక్కి చెరువు సమీపంలో ఓ మహిళ పులి ఆకారంలో ఉండే జంతువును వీడియో తీసింది.ఆ వీడియో కాస్త సోషల్ మీడియాలో కొత్తపల్లిగోరిలో పులి సంచరిస్తున్నట్లు వైరల్ అయింది. దీంతో అటవీశాఖ అధికారులు గురువారం ఉదయం బొక్కి చెరువు సమీపంలోని ఆ జంతువు తిరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఎక్కడ చూసినా పిల్లి పాదముద్రలే కనిపించడంతో అటవీ శాఖ అధికారులు వీడియో తీసిన మహిళను వివరాలు అడగగా పిల్లిని పోలిన ఆకారమే ఉందని ఆమె చెప్పడంతో అధికారులు కూడా అది పిల్లేనని నిర్ధారించారు. అది మగ జాతికి చెందిన అడవి జంగ పిల్లి అని, కొంచెం పెద్దగా ఉంటుందని భూపాలపల్లి అటవీ శాఖాధికారి నరేష్, ములుగు డివిజన్ అటవీ శాఖాధికారి శంకర్ తెలిపారు. వీడియోను జూమ్ చేసి తీయడం వల్ల ఇంకా పెద్దదిగా కనిపించిందని, రైతులెవరూ భయాందోళనకు గురి కావద్దని ధైర్యం కల్పించారు.ఈ పరిశీలనలో సెక్షన్ ఆఫీసర్ గౌతమి, బీట్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి,అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## హైనా దాడిలో దూడ మృతి



జఫర్ గడ్, మార్చి 6 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ఉప్పుగల్ గ్రామంలో గాదెపాక రమేష్ సంబంధించిన దూడ హైనా దాడిలో మృతి చెందింది . వివరాల్లోకి వెళ్తే మండలంలోని ఉప్పుగల్ గ్రామానికి చెందిన రైతు రమేష్ బుధవారం రాత్రి తమ పొలం వద్ద కొట్టంలో పశువులను కట్టేసి ఇంటికి వచ్చారు. గురువారం తెల్లారి వెళ్లి చూడగా దూడను గాయపరచి చంపేసింది గాయపర్చింది. చనిపోయిన దూడ విలువ 30 వేల రూపాయలు ఉంటుందని తెలిపాడు. అడవి జంతువు దా డిపై రైతులు అధికారులకు సమాచారం ఇచ్చారు. మాజీ సర్పంచ్ గాదెపాక సువర్ణ అయోధ్య మాట్లాడుతూ ఇటీవల హైనా దాడులు గర్మిళ్లపల్లి తండా శివారులలో జరిగాయని ఇప్పటికైనా అటవీ అధికారులు హైనా పట్టుకోవాలని అధికారులను కోరారు.




## ఎస్ఐ మందలించారని పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్యాయత్నం

రాయపర్తి,మార్చి 6(మేజర్ న్యూస్ సూర్య): ఎస్ఐ మందలించారని పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య యత్నం చేసుకున్న సంఘటన గురువారం మండలంలోని ఎర్రకుంట తండ గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఎర్రకుంట తండా కు చెందిన భూక్య మల్లు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తన మూడున్నర ఎకరాల వరి పొలం ఎండిపోవడంతో బోరు వేసుకునే ప్రయత్నం చేస్తుండగా ప్రక్క పొలం యజమాని సపావాత్ దాలియా కుటుంబ సభ్యులు బోర్ వేయకుండా అడ్డుకున్నారు. దీనికి ఇరువురు పోలీస్ స్టేషన్ కు రాగ ఎస్సై తనను తన కుమారుని ఇష్టరీతిన తిట్టడంతో మనస్థాపానికి గురైన భూక్యమల్లు తన వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పురుగుల మందు తాగిన విషయం గమనించిన కుటుంబ సభ్యులు మల్లు ను హుటా హుటిన ఆస్పత్రికి తరలించారు. సాయంత్రం మల్లు కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్ ముందు రాస్తారోకో ధర్నాకు దిగడంతో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ఈ రాస్తారోకోలో భూక్యబాలాజీ, ఐలమ్మ,సుజ్జి, చంద్రకళ, బుజ్జి,సోమన్న,నర్సింహ, శంకర్,వెంకటేష్ రాజు, బికోజి తదితరులు పాల్గొన్నారు.

## కోనాపురం శివారులో ఘోర రోడ్డు ప్రమాదం

### ఒకరు మృతి, ఇద్దరి పరిస్థితి విషమం





చెన్నారావుపేట, మార్చి 6, మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం కోనాపురం శివారులో ప్రమాదవశాత్తు 40 మంది కూలీలతో వెళ్తున్న ట్రక్కు బోల్తా కొట్టడంతో ఒకరు మృతి చెందారు, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది పలువురు గాయాలతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాలకు వెళ్తే చెన్నారావుపేట మండలం జీడిగడ్డతండా నుండి నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామానికి మిర్చి పంటను ఏరడానికి 40 మంది కూలీలు ట్రక్కులో ప్రయాణం చేస్తుండగా అదుపు తప్పి ప్రమాదం జరిగింది. ప్రమాదంలో గాయపడ్డ వారిని నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన, విషయాన్ని తెలుసుకొని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి చెందిన కుటుంబ సభ్యులను ఓదార్చి గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను కోరారు. ఇప్పటికైనా అధికారులు నిబంధనలకు విరుద్ధంగా కూలీలను తరలిస్తున్న వాహనాలపై నిగా పెట్టి చర్యలు తీసుకోవాలని ముందు ముందు ఇటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబాలు అధికారులను వేడుకుంటున్నారు.

## తన సివిల్ స్కోర్ పడిపోయిందని జిపి ట్రాక్టర్ ను తీసుకెళ్లిన మాజీ సర్పంచ్

దంతాలపల్లి మార్చి 6 మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని బిరి శెట్టి గూడెం గ్రామ మాజీ సర్పంచ్, గతంలో గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను ప్రభుత్వం సర్పంచుల ఆధీనంలో లోను సాంక్షన్ చేసి ట్రాక్టర్లను అందించడం జరిగింది. ఐదేళ్లలో ట్రాక్టర్ యొక్క కిస్తీలు పూర్తిగా కట్టకపోవడంతో, సర్పంచుల పదవీకాలం అయిపోయిన తర్వాత గత మూడు నెలలుగా కిస్తీ పెండింగ్లో ఉండడంతో, మాజీ సర్పంచ్ గుగులోత్ నెహ్రు నాయక్ బ్యాంకులో లోన్ తీసుకోవడానికి వెళ్లగా తన సివిల్ స్కోర్ పడిపోయిందని దాని మూలంగా లోను రాదని బ్యాంక్ అధికారులు చెప్పడంతో, గురువారం మాజీ సర్పంచ్, గ్రామపంచాయతీ దగ్గర ఉన్న జిపి ట్రాక్టర్ తన ఇంటికి, తీసుకుపోవడం జరిగింది. గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను తీసుకుపోవడం సరి కాదని పంచాయతీ కార్యదర్శి చెప్పినా కూడా వినిపించుకోకుండా అక్రమంగా ట్రాక్టర్ తన ఇంటి దగ్గర పెట్టుకోవడంతో, పంచాయతీ కార్యదర్శి



మండల అధికారులకు ఫిర్యాదు చేసి అనంతరం పోలీస్ స్టేషన్లో మాజీ సర్పంచ్ పై ఫిర్యాదు చేయడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి పత్రికకు తెలియజేశారు.

## ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల కోడ్ ఎత్తివేత

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, మార్చి 6 ,మేజర్ న్యూస్ సూర్య: వరంగల్– ఖమ్మం–నల్గొండ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ఫలితాలు వెలువడిననేపథ్యంలో ఎన్నికల కోడ్ ఎత్తివేసినట్లుజిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియామవళి కింద ఉన్న ఆంక్షలను ఎత్తివేసినట్లు వెల్లడించారు. జనవరి 29 నుండి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే.

## ఉద్యమకారుడు కాంగ్రెస్ నాయకుడు కొంకిస మదన్ కుమార్ కు కన్నీటి వీడ్కోలు



నర్సంపేట, మార్చి 6, మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తెలంగాణ ఉద్యమకారుడు కొంకిస మదన్ కుమార్ గౌడ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యం తో చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం మరణించిన విషయం తెలిసి వారి భౌతికాయానికి పూలమాల వేసిన నివాళి అర్పించిన బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా .గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.ఈ కార్యక్రమం లో వారి వెంటబీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ శీలం రాంబాబు నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రాంచేందర్,బీజేవైఎం మాజీ నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్ , జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యాదర్శి అచ్చ దయాకర్,బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు,బానోత్ రాజేందర్,నూనె రంజిత్ మరియు బీజేపీ నాయకుల తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



### విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశం

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 06 మేజర్ న్యూస్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియేట్ పరీక్ష కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు.పరీక్ష నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించి, విద్యార్థుల హాజరు శాతాన్ని చీఫ్ సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు. సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగా పరీక్ష నిర్వహించాలని, నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా లేదా పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, అత్యవసర వైద్య సేవల కేంద్రం ఏర్పాటు, మరుగుదొడ్లు, కళాశాలలో ఎలాంటి వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే జవాబు పత్రాలను పోలీసు బందోబస్తు మధ్య క్లోస్డ్ వాహనంలో నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఎలాంటి మాల్ ప్రాక్టీసుకు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. సెల్ ఫోన్ లు,ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించ కూడదని, నిశిత పరిశీలనతో విద్యార్థులను అనుమతించాలని స్పష్టం చేశారు.



వైద్య సేవల కేంద్రాన్ని పరిశీలించి మందులను పరిశీలించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యార్థులు ఏదేని అస్వస్థతకు గురైతే తక్షణ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.


## వృక్ష సంపదను కాపాడేదెవరు..?

మొదటి పేజీ తరువాయి..

అనుమతులు లేకుండా కర్ర రవాణా చేస్తు న్నారు మండలంలోని అటవీ సంపదను కొల్లగొట్టి సొమ్ము చేసుకుం టున్నారు. రెండు నుంచి మూడు చెట్లకు అనుమతులు తీసుకొని, పెద్ద సంఖ్య లో చెట్లను నరుకుతున్నారు. ఎల్కతుర్తి అటవీశాఖ రేంజ్ పరిధిలో చుట్టుప క్కల నుంచి ప్రతిరోజు సాయంత్రం, కర్ర పెద్ద మొత్తంలో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కలప వ్యాపారం చేసే కొంతమంది సిండికేట్ గా మారి విలువైన చెట్లను అక్రమంగా నరుకుతూ గుట్టుగా తరలిస్తున్నారు. కలప రవాణా చేయాలంటే సంబంధిత రైతు పట్టాదారు పాస్ పుస్తకాన్ని రెవెన్యూ అధికారులకు చూపించాలి. కలప సాగు, విస్తీర్ణం, ఇతర వివరాలను చూసి రవాణాకు రెవెన్యూ శాఖ అనుమతులు ఇవ్వాల్సి ఉంది. దీనికి ముందు అటవీశాఖ అనుమతులు తప్పనిసరి. ఇవేమీ తమకు పట్టవు అన్నట్లుగా అక్రమార్కులు నిబంధనలను గాలికి వదిలేసి కర్ర వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. కొందరు అనుమతులతో కర్ర వ్యాపారం చేస్తుంటే, మరికొందరు అక్రమంగా చేస్తున్నారు.

### కేసులు పెట్టినా తగ్గేదెలేదు..

వృక్షసంపద రోజురోజుకు తరిగిపోతుంది. కర్ర అక్రమ వ్యాపారాన్ని అడ్డుకుంటున్నాడనే నేపంతో ఎల్కతుర్తి రేంజ్ పరిధిలో పనిచేస్తున్న ఓ అధికారిని ఇక్కడి నుంచి తప్పించేందుకు కొందరు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇక్కడి కర్ర వ్యాపారులపై సంబంధిత అధికారులు కేసులు నమోదు చేసిన తీరు మారడం లేదు. ఇటీవల ఓ వ్యాపారి అక్రమంగా కొనుగోలు చేస్తున్న టేకు చెట్ల వ్యవహారాన్ని బట్టబయలు చేశాడనే కోపంతో సదరు అధికారిని టార్గెట్ చేసి, అవినీతి పేరుతో తప్పించేందుకు అటవీశాఖ ఉన్నతాధికారులకు సైతం ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఇదే రేంజ్



పరిధిలోని మరో అధికారి బలం తో కర్ర వ్యాపారులు రెచ్చిపోతున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనా కలప అక్రమ రవాణాను నియంత్రించడంలో అటవీ శాఖ అధికారులు విఫలమవుతున్నారు.

### ఆగని రవాణా.. తనిఖీలు నామమాత్రం

ఎల్కతుర్తి రేంజ్ పరిధిలో కలప అక్రమ రవాణాకు అటవీశాఖ అధికారులు వత్తాసు పలుకుతున్నారనే వాదనలు వినబడుతున్నాయి. ప్రతి నెల అటవీ శాఖ అధికారులకు భారీ ముడుపులు అందుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. అటవీ శాఖ అధికారుల కనుసన్నల్లోనే అక్రమ రవాణా చేస్తున్నారనే ప్రచారం



జరుగుతుంది. ఇప్పటి వరకు మండలంలో ఉన్న పలు శామిల్ లు, టింబర్ దుకాణాల్లో తనిఖీలు చేయకపోవడం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విలువైన చెట్లను నరుకుతూ వ్యాపారం చేస్తున్న మాఫియాను జిల్లా అధికారులు కట్టడి చేయాలని స్థానికులు కోరుతున్నారు. నిఘా పెట్టి పట్టుకుంటాం..

### ఎఫ్ ఆర్ ఓ శిరీష

కలప అక్రమ దందా మా దృష్టికి రాలేదు. అక్రమ రవాణాను అడ్డుకునేందుకు కఠినంగా వ్యవహరిస్తాం. అక్రమ రవాణాపై మాకు సమాచారం ఇస్తే వాహనాలను పట్టుకుంటాం. ఎక్కడైనా అక్రమ కలప నిల్వలు ఉన్నట్లయితే మా దృష్టికి తీసుకురావాలి. అటవీ సంపదను కొల్లగొట్టినా, అక్రమంగా కలపను రవాణా చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.



## ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులకు ఫీజు చెల్లింపులో 25 శాతం రాయితీ

### కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 06 మేజర్ న్యూస్: మార్చి 31 లోగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులకు ఫీజు చెల్లింపులో 25 శాతం రాయితీ అవకాశం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.గురువారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మున్సిపల్, పట్టణ ప్రణాళిక, పంచాయతి అధికారులతో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు పరిష్కరించే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ మున్సిపల్ పరిధిలో మున్సిపల్ అధికారులు, పంచాయతీల పరిధిలో పంచా యతీ అధికారులు సమన్వయంతో ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. మార్చి 31 లోపు ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియకు చెల్లించే మార్కెటింగ్ ఫీజు చెల్లిస్తే దరఖాస్తు దారులకు 25 శాతం రాయితీ అవకాశం కల్పించినట్లు తెలిపారు. దరఖాస్తు దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు దారులు ఎల్ఆర్ఎస్ సిటిజన్ యాప్ https://lrs.telangana.gov.in నుండి చెల్లింపు చేసిన దరఖాస్తు దారులకు మాత్రమే ఫీజు చెల్లింపులో 25 శాతం రాయితీ వస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పట్టణ ప్రణాళిక అధికారి సునీల్, పంచాయతి కార్యాలయ ఏఓ బుచ్చి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణ


### అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



కురవి,మార్చి6,మేజర్ న్యూస్( సూర్య ): రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అనధికార లే అవుట్ల క్రమబద్ధీకరణ సదావకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. ప్రజా సమాచారం మేరకు గురువారం జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు.పథకం అమల్లో భాగంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని గత నాలుగేళ్లుగా పెండింగ్లో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలు కల్పించిందని ఎల్ఆర్ఎస్ ఫీజులోనూ 25% రాయితీ ఇవ్వనుంది. నేరుగా క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించినందున మార్చి 31 లోగా ఈ రిజిస్ట్రేషన్ లను పూర్తి చేసుకున్న వారికి ఎల్ఆర్ఎస్ ఫీజులో రాయితీ వర్తిస్తుందని ఆయన అన్నారు. 2020 సంవత్సరంలో రూ 1000/- కట్టి ఎల్ఆర్ఎస్ లో దరఖాస్తు చేసుకున్న వారి అర్జీల పరిశీలన ప్రారంభమైంది. తమ ప్లాటు రెగ్యులరైజ్ చేసుకునే వారికి ప్లాటు రిజిస్ట్రేషన్ చేసుకున్న వాటి వాల్యుయేషన్ ప్రకారం ఎల్ఆర్ఎస్ లో దరఖాస్తు ఫీజు నిర్ణయిస్తారని, 2020 సంవత్సరంలో అప్లికేషన్ చేసుకున్నవారు, తమ తమ పురపాలక, సంబంధిత కార్యాలయాల్లో సంప్రదించి తమ ప్లాటును రెగ్యులైజ్ చేసుకోవాలని సూచించారు. ప్రజలు వారి భూములను ఎలాంటి వివాదాలు లేకుండా ఉండేందుకు వారు నిర్మించుకునే గృహాలకు వివిధ బ్యాంకుల ద్వారా రుణాలు పొందేందుకు ఎల్.ఆర్.ఎస్ ఉపయోగపడుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలన్నారు. ఈ నెల 31వ తేదీ వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలన్నారు. అనుమానాలు, ఇబ్బందులు ఎదురైతే సంబదిత మునిసిపల్, గ్రామపంచాయతీ కార్యాలయాలలోని హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని కోరారు. అర్హులైన వారందరూ గడువులోగా ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకోవాలని ఆయన అన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి



తొర్రురు మార్చి 6 మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని అమ్మా పురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏఎంసి డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి కూతురు వివాహ వేడుకలో పాలకుర్తి నియో జకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హను మండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొ ని వదువరులకు, నూతన వస్త్రాలను బహూకరించి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించడం జరిగింది. ఈ సంద ర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ నవ దంపతులు, కలకాలం ఆయురా రోగ్యాలతో, సిరి సంపదలతో, జీవించాలని, ఆమె ఆకాంక్షించారు. వివాహం అనేది, ఒక పవిత్ర బంధం అని, ఆ బంధాన్ని, ఆదర్శవంతంగా, కొనసాగించి, భవిష్యత్ తరానికి, కుటుంబ జీవనానికి పునాదిగా అందించవలసిన బాధ్యత ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గంజి విజైపాల్ రెడ్డి ప్రసాద్ రెడ్డి దేవేందర్ రెడ్డి, పెదగాని సోమయ్య, మాజీ కౌన్సిలర్, గజానంద్, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు ఉన్నారని ధైర్యాన్ని ప్రజలకు కలిగించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హనుమకొండ సూర్య ప్రతినిధి ,మార్చి 6, మేజర్ న్యూస్ సూర్య; పోలీసులు ఉన్నారు మనకు సాయం చేస్తారనే ధైర్యాన్ని ప్రజలకు కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ సిబ్బందికి సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెట్రోకార్, ఇంటర్ సెప్టార్కార్, హైవే పెట్రోలింగ్ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందితో వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం పోలీస్ కమి షనరేట్ కార్యాలయములో సమావే శాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావే శంలో ముందుగా సిబ్బంది ఏ విధమై న విధులు నిర్వహిస్తున్నారని పోలీస్ కమిషనర్ సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. అనంతరం పోలీస్ కమిష నర్ మాట్లాడుతూ ఫిర్యాదు వచ్చిన వెంటనే సిబ్బంది స్పందించి ఫిర్యాదు వద్దకు చేరుకొని వారి సమస్యను అడిగి తెలుసుకొని పరిష్కారించడం లేదా పోలీసు స్టేషన్ అధికారి దృష్టికి తీసుకవెళ్ళడం చేయాలని తెలిపారు. ప్రధానంగా పెట్రోలింగ్ నిర్వహించే సిబ్బంది విజిబుల్ పోలీసింగ్లో భాగంగా నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, ముఖ్యంగా రద్దీ ప్రాంతాల్లో పెట్రోలింగ్ అధికంగా చేయాలని పేర్కొన్నారు. నేరం జరిగిన తరువాత పోలీసులు వెళ్ళేదాని కన్నా నేరం జరగకుండా చేయడం మంచిదని, ఇది దృష్టిలో పెట్టుకొని పెట్రోలింగ్ విధులు నిర్వహించాలని, అలాగే రాత్రి సమయాల్లో ప్రజలు మనపై ఉన్న నమ్మకానికి తగ్గట్టుగా పెట్రోలింగ్ చేసి






చోరీలను నియంత్రించాలని తెలిపారు. పెట్రో సిబ్బంది పెట్రోలింగ్ మాత్రమే కాకుండా ఎదైనా ట్రాఫిక్ సమస్య వచ్చినపుడు కూడా వెంటనే స్పందించి ట్రాఫిక్ క్రమబద్ధీ కరించాలని పేర్కొన్నారు. ఫిర్యాదు దారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ తెలంగాణ పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలు పెంచాలని పోలీస్ కమిషనర్ సూచించారు. సమావేశంలో అదనపు డిసిపి రవి, పోలీస్ కంట్రోల్ రూం ఇన్స్పెక్టర్ విశ్వేశ్వర్, ఐటీకోర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలల్లో రాణించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్**

**-విజేతలకు బహుమతులు అందజేత**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 6,మేజర్ న్యూస్ (సూర్య ): మహిళలు అన్ని రంగాలల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ లెనిన్ వత్సల్





టోప్పో, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ కే.వీరబ్రహ్మాచారి, చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగినిలు ఒత్తిడి నుంచి బయటకు రావడానికి ఇలాంటి ఆటల పోటీలు ఎంతగా నో ఉపయోగపడతాయని తెలిపారు.క్రీడా పోటీలలో గెలుపొందిన నీలోఫర్, స్వరూప, సుస్మిత, అనిత, సరిత, తబాష్మ, కళ్యాణి, ప్రసన్న, అలివేలు,



సంధ్యారాణి, శ్రావణి, లకు బహుమతులు అందజేశారు. మహిళా ఉద్యోగినిలకు కలెక్టర్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు



తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు మమ్మద్ రఫీ, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ ధనమ్మ, మహబూబాబాద్ జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం కార్యదర్శి కొప్పు ప్రసాద్ కోశాధికారి డాక్టర్ రాజశేఖర్, పబ్లిసిటీ సెక్రటరీ పి.రాజేంద్రప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సోమ్లా నాయక్ ఉపాధ్యక్షురాలు నీలోఫర్ ఆజ్మీ, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ ప్రియదర్శిని మరియు క్రీడా పోటీలలో పాల్గొని బహుమతులు పొందిన వారందరూ హాజరైయ్యారు.

# ఎల్ఆర్ఎస్ ఉన్న స్థలాలకే ప్రభుత్వ అనుమతులు

**మార్చి 31 లోగా ఎల్.ఆర్.ఎస్.కు**

**రుసుము చెల్లించిన వారికే 25 శాతం తగ్గింపు**

**ఎల్ఆర్ఎస్ సమాచారం అందించేందుకు ఎస్ఎంఎస్ లు పంపిస్తున్నాం**

**హెల్ప్ డెస్క్ లను వినియోగించుకోవాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్**



జనగామ అర్బన్, మార్చి 6, మేజర్ న్యూస్ సూర్య: ఎల్ఆర్ఎస్ ఉన్న స్థలాలకే ప్రభుత్వ అనుమతులు అని మార్చి 31 లోగా ఎల్ఆర్ఎస్ కు రుసుము చెల్లించిన వారికే 25 శాతం తగ్గింపని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎల్ ఆర్ఎస్ పై అవగాహన కల్పించేందుకు సంబంధిత అధికారులతో మున్సిపల్ ప్రత్యేక అధికారి ఆదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ రియల్ ఎస్టేటర్లకు, భూ విక్రయ దారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 62 వేల దరఖాస్తులు ఎల్ఆర్ఎస్ కు వచ్చాయన్నారు. మున్సిపాలిటీలో 16వేల దరఖాస్తులు వచ్చాయని, అందులో 3వేల దరఖాస్తులను పరిష్కరించినట్లు తెలిపారు. అనధికార వెంచర్లలో 10 శాతం ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయినవారు మిగతా ఫ్లాట్లను రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో పాటు ఎల్ఆర్ఎస్ కు రుసుము చెల్లించినచో 25 శాతం రాయితీ సదుపాయం వర్తిస్తుందని తెలిపారు. సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మార్చి 31 లోగా ఈ సేవలను పొందవచ్చునని పేర్కొన్నారు. మున్సిపల్ కలెక్టరేట్ కార్యాలయాలలో హెల్ప్ డెస్క్ లు పెట్టామని, సందేహాల నివృత్తికి జిల్లా కలెక్టరేట్లో సహాయ కేంద్రం నెంబర్ 9948187334, జనగామ పురపాలక సహాయ కేంద్రం నెంబర్ 8978207205 లో సంప్రదించ వచ్చునని తెలిపారు. ఎస్.ఎం.ఎస్ లు రాకపోయినా హెల్ప్ డెస్క్ ల ద్వారా సమాచారం పొందవచ్చునని పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ కొరకు చేసుకున్న దరఖాస్తులలో చెల్లించిన సొమ్ములో తిరస్కరణ పొందిన దరఖాస్తులకు 10 శాతం మినహాయింపు చేసి మిగతా నగదు తిరిగి ఇవ్వడం జరుగుతుందన్నారు .లేఅవుట్ లేని స్థలాలు కొనుగోలు చేసి సమస్యలు తెచ్చుకోరాదన్నారు. స్థలాల పట్ల ప్రజలకు భద్రత ఇస్తూ తగిన న్యాయం చేకూర్చాలన్నారు. మార్చి 31లోగా ఎల్ఆర్ఎస్ కు రుసుము చెల్లించిన వారికే డిస్కౌంట్ పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ఎల్ ఆర్ ఎస్ చేసుకునే వారికి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో కూడా హెల్ప్ డెస్క్ లు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రియల్ ఎస్టేటర్లు ఎల్ఆర్ఎస్ పై వేసిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ అపోహలను సందేహాలను నివృత్తి చేశారు. సమావేశంలో మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జనగామ ఆర్డిఓ గోపి రామ్, డిటిసిపిఓ వీరస్వామి, జనగామ, స్టేషన్ ఘన్పూర్ మున్సిపల్ కమిషనర్లు వెంకటేశ్వర్లు, రవీందర్, సబ్ రిజిస్ట్రార్లు, తహసిల్దార్లు, రియల్ ఎస్టేటర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## కొమ్మాల జాతరకు రూపుదిద్దుకుంటున్న కాంగ్రెస్ ప్రభబండి

**అల్లం బాలకిషోర్ రెడ్డి సౌజన్యంతో ఏర్పాట్లు**

గీసుగొండ మార్చ్ 6 మేజర్ న్యూస్ (సూర్య): గీసుగొండ మండలంలోని కొమ్మాల గ్రామంలో ఈనెల 14 నుండి జరగనున్న కొమ్మాల జాతర సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రభ బండిని జిల్లా నాయకులు వీరగోని రాజ్ కుమార్, మండల కాంగ్రెస్ నాయకులు అల్లం మర్రెడ్డి సమక్షంలో రూపుదిద్దుకుంటుంది.కాంగ్రెస్ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డి సౌజన్యంతో ప్రభ బండి సిద్ధం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.అత్యంత ఎత్తులో 55 ఫీట్లతో ప్రభబండిని తయారుచేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీద కుమారస్వామి,నంద నాయక్ తండ మాజీ సర్పంచ్ రవి,ఊకల్ సొసైటీ డైరెక్టర్ నిమ్మ,మాజీ ఉపసర్పంచ్ ధోనికే కొమురయ్య, దస్రుతండా మాజీ సర్పంచ్ స్వామి,నంద నాయక్ తండ గ్రామ పార్టీ అధ్యక్షులు నరేష్, మచ్చాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లు మంద రమేష్, బొడిగ శోభన్ బాబు,భోగి శీను, వాంకుడు తిరుపతి,గుగులోతు రాజు, బాదావత్ బాలాజీ,బోనగాని రాజ్ కుమార్, ఎడ్ల బాబు,బానోతు శ్రీనివాస్, వాంకుడు రాజు,చల్ల కృష్ణారెడ్డి,ధరం సోత్ వీరన్న, సాయిలి స్వామి,బాదావత్ కృష్ణ, బాదావత్ నరసింహ,వివేక్ చౌదరి,వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జాతర మార్గంలో... ప్రమాదకరంగా మలుపులు



ఆదమరిస్తే ప్రమాదాల బారిన పడడం తప్పదు

పలు చోట్ల రోడ్డు అంచులు కోతకు గురి,

అంచుల వెంబడి లోతైన కాలువలు గుంతలు

గుంతలు పూడ్చారు.. మలుపులు మరిచారు

ప్రమాద హెచ్చరిక, సూచిక బోర్డులు కరువు

నివారణ చర్యలు చేపట్టాలంటూ వాహనదారులు వేడుకోలు

రేగొండ,మార్చి 06,మేజర్ న్యూస్ (సూర్య): కొడవటంచ జాతరకు వెళ్ళే మార్గంలోని మూల మలుపులు వాహనదారులకు ప్రమాదకరంగా మారాయి. సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొడవటంచ శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 9వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారి సన్నిధికి వచ్చి మొక్కులు తీర్చుకోనున్నారు. జాతరకు వచ్చే భక్తుల దృష్ట్యా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

**ప్రమాదకరంగా మలుపులు**

జాతరకు వెళ్లే ప్రధాన మార్గాల్లో ఒకటైన భాగిర్తిపేట క్రాస్ రోడ్డు నుండి భాగిర్తిపేట,గూడేపల్లి గ్రామాల మీదుగా వెళ్లే మార్గంలో కొన్ని మూల మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. వరదల తాకిడికి వల్ల కొన్ని మలుపుల్లో రోడ్డు అంచులు కోతకు గురై దారుణంగా మారాయి. రోడ్ల అంచు వెంబడే లోతైన కాలువలు,గుంతలు ఉన్నాయి. ఆదమరిచి వాహనాలు నడిపితే ప్రమాదం తప్పదంటూ వాహనదారులు వాపోతున్నారు.



**గుంతలు పుడ్చారు.. మలుపులు మరిచారు**

ఇటీవల అధికారులు తాత్కాలికంగా మరమ్మతులు చేసి గుంతలు పూడ్చారు



కానీ మూల మలుపులు మరిచారు అంటూ ప్రజలు,వాహనదారులు విమర్శిస్తున్నారు.

**సూచీక బోర్డులు కరువు**

మూలమలుపులను గుర్తించే విధంగా సూచిక బోర్డులు లేకపోవడంతో, ఎక్కడ మూల మలుపులు ఉన్నాయో తెలియక వాహనదారులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందంటూ పలువురు ఆరోపిస్తున్నారు. రోడ్ల అంచు వెంబడే లోతైన గుంతలు, కాలువలు ఉన్నాయి.రాత్రి వేళల్లో ఈ ప్రదేశాల్లో ఆదమరిస్తే ప్రమాదం తప్పదంటూ వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నివారణ చర్యలు చేపట్టాలి: వాహనదారులు**

ఎలాంటి ప్రమాదాలు జరగకముందే సంబంధిత అధికారులు స్పందించి మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని వావాహనదారులు కోరుతున్నారు.

---



## పరీక్షా కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్

హనుమకొండ , మార్చి 6, మేజర్ న్యూస్ సూర్య: ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను గురువారం హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి సందర్శించారు. హనుమకొండ వడ్డేపల్లి లోని ప్రభుత్వ పింగిళి బాలికల జూనియర్ కళాశాల, హనుమకొండ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, రెజోనేన్స్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలో చేసిన తాగునీరు, తదితర ఏర్పాట్లను గురించి అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు.



## ఈదురు గాలులకు నేలకొరిగిన మొక్కజొన్న పంట

### పరిశీలించిన ఏఓ గంగా జమున



శాయంపేట, మార్చి 6, మేజర్ న్యూస్ సూర్య : ఈదురు గాలునకు మండల కేంద్రంలో బుధవారం రాత్రి మొక్కజొన్న పంట పూర్తిగా నేలకొరగడంతో గురువారం మొక్కజొన్న పంటలను మండల వ్యవసాయ అధికారి గంగా జమున పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు తమకు జరిగిన పంట నష్టం గురించి వ్యవసాయ అధికారికి విన్నవించుకుని తమకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని మండల వ్యవసాయ అధికారి గంగాజమున ను వేడుకున్నారు. అనంతరం ఏఓ గంగాజమున మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన రైతులు దుంపల రంజిత్ కు చెందిన 3 ఎకరాలు,దుంపల నాగిరెడ్డికి చెందిన ఒక ఎకరం, చెరుకు గోపాల్ రెడ్డి కి చెందిన ఎకరం నర .దుంపల ఎద్మకు చెందిన 2ఎకరాలు,దుంపల పుష్పనీలకు చెందిన 2 ఎకరాలన్నర, దుంపల రాజుకు చెందిన 1ఎకరం,వల్ల సునితకు చెందిన 2 ఎకరాలన్నర మొక్కజొన్న వంటలు పూర్తిగా నేలకొరిగాయని, ఈ పంట నష్ట వివరాలు ప్రభుత్వానికి పంపించి రైతులకు సష్టపరిహారం అందేలా చేస్తామన్నారు. ఆమె వెంట ఏరుట ఆర్చన, రైతులు ఉన్నారు.

## పదవీ విరమణ చేసిన హోంగార్డ్ ను సత్కరించిన సిపి



హనుమకొండ, మార్చ్ 6, మేజర్ న్యూస్ సూర్య: సుధీర్ఘ కాలంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో హోంగార్డ్ విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన హోం గార్డ్ మొహిన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం సీపీ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. భవిష్యత్ లో ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు రవి సురేష్ కుమార్, ఏసీపీ నాగయ్య, ఆర్. ఐ చంద్రశేఖర్లు పాల్గొన్నారు.

## ప్రగతి సింగారం సబ్ స్టేషన్ లో 11 కేవీ బ్రేకర్ ను ప్రారంభించిన డీఈఈ సౌమ్యానాయక్



శాయంపేట, మార్చి 6, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో 11కేవీ బంచ్డ్ ఫీడర్ను ఏర్పాటు చేసి కొత్త బ్రేకర్ను చార్జ్ చేయగా గురువారం విద్యుత్ శాఖ డీఈఈ సౌమ్యనాయక్ బ్రేకర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సౌమ్యనాయక్ మాట్లాడుతూ సమ్మర్ యాక్షన్లో భాగంగా ప్రగతి సింగారం 33/11కేవీ సబ్ స్టేషన్ లోని 11కేవీ బంచ్డ్ ఫీడర్ కాట్రపల్లి, ప్రగతి సింగారం ఫీడర్లను వేరు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏడీఈ దేవేందర్నాయక్,శాయంపేట ఏఈ చందూలాల్, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు

**నిబంధనల ప్రకారం ఇళ్లు కట్టుకుంటేనే బిల్లు**

**ఇష్టానుసారంగా నిర్మించుకుంటే బిల్లు రాదు**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**కొనయమాకుల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే**

గీసుగొండ మార్చ్ 6 మేజర్ న్యూస్ (సూర్య): పేద ప్రజల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిజం చేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.గురువారం గీసుగొండ మండలం కొనయమాకుల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముగ్గుపోసి ,భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సొంతింటి కల సహకారం కోసం ప్రజలు పదేళ్లుగా ఎదురుచూశారని,ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల ఇళ్ల నిర్మాణానికి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తుందన్నారు.బడుగు వర్గాల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇల్లు అని, వీటి పట్టాల పేరు మహిళల పేరు మీదనే ఉంటాయని అన్నారు.పనులు జరుగుతున్న క్రమంలో నిధులు విడుదల చేయడం జరుగుతుందని త్వరగా పనులు పూర్తిచేయాలని లబ్ధిదారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇల్లు కట్టుకుంటేనే బిల్లు మంజూరు అవుతుందని, ఇష్టానుసారంగా నిర్మించుకుంటే బిల్లు రాదని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజురుచేస్తామని, ఇండ్ల కోసం ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం



లేదని పేర్కొన్నారు.విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు.కాగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్లు నిర్మించుకోవాలన్న నిబంధనను కొందరు లబ్ధిదారులు వ్యతిరేకిస్తున్నారు.తమకు నచ్చినట్టు కట్టుకోకుండా ఎలా ఇళ్లు నిర్మించుకోవాలని,ప్రభుత్వ నిబంధనను సడలించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణవేణి, తహసిల్దార్ ఎండి రియాజుద్దీన్, ఆర్ఐ సాంబయ్య,కార్యదర్శి హేమలత,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నోరు బాగుంటే ఆరోగ్యం బాగుంటుంది




**నోటి పరిశుభ్రత పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి**

**నోటి సమస్యలను నిర్లక్ష్యం చెయొద్దు**

**2కే వాకథాన్ను ప్రారభించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

హనుమకొండ ,మార్చి 6 ,మేజర్ న్యూస్ సూర్య: జాతీయ దంతవైద్యుల దినోత్సవం సందర్భంగా ఇండియన్ డెంటల్ అసోసియేషన్ అద్వర్యంలో ఏర్పాటు చేసిన 2కే వాకథాన్ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. హన్మకొండ కలెక్టరేట్ నుండి పబ్లిక్ గార్డెన్ వరకు నిర్వహించిన వాక్ లో ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ నోరు బాగుంటే ఆరోగ్యం బాగుంటుందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. నోటి పరిశుభ్రతను కాపాడుకోవడం ద్వారా, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు, అనారోగ్యాల ముప్పును కూడా తగ్గించవచ్చని తెలిపారు. నోటి పరిశుభ్రత పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నోటి సమస్యలు వచ్చినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని అప్పుడే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. దంత సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డెంటల్ వైద్యులను ఎంపీ అభినందించారు. గ్రామీణ స్థాయిలో దంత సమస్యలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో




డా.జయసింహ రెడ్డి, వేణుయాదవ్, మరియు డా. రామ్ ప్రసాద్ రెడ్డి, డా. కార్తిక్, డా.నరేష్ ఇతర డేంటల్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



**కోటగుళ్ళు గోశాల గోమాతలకు**

## దాన బస్తాల వితరణ

గణపురం రూరల్ , మార్చి 0 6 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన వినయ్ హాస్పిటల్స్ నిర్వాహకులు చెలుమల్ల స్వరూప, సంపత్ దంపతులు వారి కుమారుడు వినయ్ 9వ సంవత్సర జ్ఞాపకార్థం దాన బస్తాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన సంపత్ స్వరూప దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చల్లా



గీసుగొండ మార్చ్ 6 మేజర్ న్యూస్ (సూర్య) పరకాల నియోజకవర్గం గీసుగొండ మండలం వంచనగిరి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు,మాజీ కుడా డైరెక్టర్ కొల్పుల కట్టయ్య - పద్మ దంపతుల కుమారుడు సందీప్ - రమ్య ల వివాహ వేడుకలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## యువత సేవా దృక్పదమును అలవర్చుకోవాలి



ఐనవోలు మార్చి (6) సూర్యా న్యూస్: నేటి తరం యువకులు సేవ భావాన్ని అలవార్చుకోవాలని హర ఫాండేషన్ బాద్యుడు గడ్డం సాయి తెలిపారు గురువారం ఐనవోలు మండల కేంద్రం నుండి హర ఫాండేషన్ వారి మిత్ర బృందం తో కలిసి ప్రమాదవ శాత్తు కాలు చెయ్ విరిగి,గారిడియన్ హాస్పటల్లో చికిత్స పొందుతూన్న కోకిల అరవింద్ పరామర్శించి, ఆర్థిక సహాయం అందించి వారికీ మానసిక దర్యాన్ని ఇవ్వడం జరిగింది ఇటువంటి కార్యక్రమాలు నేటి సమాజంలో మానవతా కలిగిన మనుషులు ఉండటం వలన జరుగుతుంది, అరుణ్ వెంపటి,ఆగపాటి తరుణ్, మరియు వారి మిత్ర బృందం పాల్గొన్నారు.

# 16న స్టేషన్ ఘనపూర్ కు సీఎం రేవంత్ రెడ్డి

**సీఎం చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే  కడియం శ్రీహరి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ అర్బన్, మార్చి 6, మేజర్ న్యూస్ సూర్య: ఈనెల 16న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సీఎం చేతుల మీదుగా శంకుస్థాపనలు చేసే అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఈ నెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనపూర్ (స్టేషన్) పర్యటనకు రానున్న నేపథ్యంలో చేపట్టాల్సిన పనులపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు  పింకేష్ కుమార్,  రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి ఘనపూర్ (స్టేషన్) ఎమ్మెల్యే  కడియం శ్రీహరి ఆర్డీఓలు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్  ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ దాదాపు 816 కోట్ల రూపాయలతో ఘనపూర్





(స్టేషన్) నియోజకవర్గానికి వివిధ కార్యాలయాలు, అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని, అందుకు సంబంధించిన వాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందన్నారు. వంద పడకల ఆసుపత్రి, యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బంజారా భవన్, సమీకృత రెవెన్యూ డివిజన్ కార్యాలయ సముదాయం, విద్యుత్ సబ్ స్టేషన్, ఏడు మండలాల వారీగా ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల్లో ఇందిరమ్మ ఇళ్లు, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా మంజూరైన రోడ్లకు, చిల్పూర్, వేలేరు మండలాల్లో ఎంపీడీఓ కార్యాలయలకు శంకుస్థాపనలు చేయనున్నారని, ఇందుకు గాను ప్రణాళికాబద్ధంగా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. మహిళా సాధికారత దిశగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు సౌర విద్యుత్ ప్లాంట్, పెట్రోల్ బంక్ లకు శంకుస్థాపనకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఆయా పనులను శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందని వెల్లడించారు. అలాగే తగు జాగ్రత్తలతో అన్ని ఏర్పాట్లను పక్కాగా నిర్వహించాలని, ఈ పర్యటనను విజయవంతం చేయాలని తెలిపారు.సమీక్ష సమావేశంలో  ఆర్డీఓలు గోపిరామ్, వెంకన్న, ఏసీపీ భీం శర్మ, పీడీ డిఆర్డిఓ వసంత, డిఏంహెచ్ఓ మల్లికార్జున రావు, డిపిఓ స్వరూప, హౌసింగ్ పీడీ మాతృ నాయక్, విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ శాఖ అధికారులు, పోలీసు అధికారులు, తహసీల్దార్లు, ఇతర సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**కాకతీయ యూనివర్సిటీ వైస్  ఛాన్సలర్ ఆచార్య కె .ప్రతాపరెడ్డి**

**ప్రపంచాన్ని శాసించే స్థాయి భారతీయ యువతకు ఉంది**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

కేయూ, మార్చి 6, మేజర్ న్యూస్ సూర్య: మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, మహిళలు నిర్వహణ పదవుల్లో సమర్థవంతంగా రాణించగలుగుతారని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి అన్నారు.గురువారం విశ్వవిద్యాలయ ఆడిటోరియం లో మార్చి 6 వ తేది ఉదయం  మహిళా ఇంజనీరింగ్  కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. భిక్షాలు అధ్యక్షతన నిర్వహించిన ముందస్తు మహిళా దినోత్సవ సంబరాల లోవరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి లు ముఖ్య అతిదిగా విచ్చేసి ప్రసంగించారు.విశ్వ విద్యాలయ మహిళా అధ్యాపకులు అడ్మినిస్ట్రేషన్ లో ఉన్నారని,  మహిళలకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, మహిళా సాధికారత విద్య ద్వారానే సాధ్యం అన్నారు.విశిష్ట అతిదిగా విచేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మహిళ లు ధైర్యంగా, డైనమిక్ గా ఉండాలి అన్నారు, విజయానికి షార్ట్ కట్స్ లేవు అని పేర్కొన్నారు. తెలివితేటలను జాగ్రత్త గా వాడుకోవాలి, విజయ పథాన్ని







ఎంజాయ్ చేయాలని అన్నారు, తల్లితండ్రులను మరువవద్దని తెలిపారు. ప్రపంచాన్ని శాసించే స్థాయి కి భారతీయ యువత ఉందని అన్నారు. భారతీయ సంప్రదాయాలను, కట్టు బాట్లను గౌరవించాలని తెలిపారు. విజయం ఒక మానసిక స్థితి అన్నారు.గౌరవ అతిధిగా విచ్చేసిన పాలక మండలి సభ్యులు డాక్టర్ బి. రమ మాట్లాడుతూ మహిళల్లో మానసిక స్థిరత్వం ముఖ్యం అన్నారు. టెక్నాలజీ అభివృద్ధి  క్రమం లో చాల జాగ్రత్త గా వ్యవహరించాలి అన్నారు. విశ్రాంత తెలుగు విభాగ ఆచార్యులు ఆచార్య కాత్యాయనీ విద్మేహి మాట్లాడుతూ శ్రామిక వర్గాల పోరాట పలితమే మహిళా దినోత్సవం అన్నారు. సంఘటితం గా స్త్రీ వాద హక్కులను పరిరక్షించుకోవాలి తెలిపారు. మహిళలు ప్రశ్నించేతత్వం పెంచుకోవాలి అన్నారు.  కార్యక్రమానికి కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ టి. స్వప్న కన్వీనర్ గా వ్యవహరించారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థిని లు పాల్గొన్నారు.



## ఆదర్శ జంటకు ఆర్థిక సాయం అందజేసిన మార్నేని రవీందర్రావు దంపతులు



ఐనవోలు ( మార్చి 6) సూర్య న్యూస్ : అయినవోలు గ్రామానికి చెందిన బొల్లెపెల్లి శ్రీధర్ రాణి ల కుమారుడు భరత్ గౌతమిని ఆదర్శ వివాహం చేసుకున్నారు. గౌతమి అనాథ అమ్మాయి కావడం వల్ల మెషిన్ ఇండియా వారు చేరదీసి విద్యాభ్యాసం అందించారు. ఈ ఆదర్శ జంటను ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ మారినేని రవీందర్రావు దంపతులు ఆశీర్వదించి ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా రవీందర్రావు మాట్లాడుతూ నేటి రోజులలో యువత పక్కదారులు పడుతున్న సమయంలో తల్లిదండ్రుల మాట వినని రోజులో ఇష్టం వచ్చినట్లు తిరిగే నేటి సమాజం నుండి భరత్ గౌతమిని వివాహం చేసుకోవడం ఆదర్శనీయమన్నారు. మార్నేని దంపతులు జంటను ఆశీర్వదించి దీవెనలు అందజేశారు. ఈ జంట పట్ల గ్రామస్తులందరూ హర్షం వ్యక్తం చేశారు.

## రేగొండ ఎస్ఐ పై బదిలీ వేటు...?

### అధికార పార్టీ నాయకునికి సాయం చేయడం వల్లే అంటూ చర్చలు

రేగొండ,మార్చి 06,మేజర్ న్యూస్ (సూర్య): అధికార పార్టీ నాయకుడికి సహాయం చేయబోయి ఎస్ఐ అడ్డంగా ఇరుక్కున్నట్లు ఉమ్మడి మండలంలో చర్చనీయాంశమైంది. ఉమ్మడి మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకుడికి కాంట్రాక్టు పనుల నిమిత్తం రేగొండ ఎస్ఐ సందీప్ కుమార్ కంకర,ఇటుక తక్కువ ధరకు కొనుగోలు చేయాలని యజమానులను కోరడంతో వారు నిరాకరించి ఎస్పీ కి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ విషయమై ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక విచారణ చేపట్టగా, విచారణలో ఎస్ఐ పై వచ్చిన ఆరోపణలు నిజమని తేలడంతో వీఆర్ కు అటాచ్ చేసినట్లు సమాచారం. ఏదేమైనప్పటికీ అధికార పార్టీ నాయకునికి సాయం చేయబోయి అడ్డంగా ఇరుక్కున్న ఎస్ఐ అంటూ మండలంలో చర్చలు కొనసాగుతున్నాయి.

## కాకతీయ మ్యూజికల్ గార్డెన్ పునరుద్ధరణ

# పనులు త్వరితగతిన పూర్తి చేయండి



### కూడా వైస్ చైర్మన్, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే

వరంగల్ టౌన్, మార్చి 6 ,మేజర్ న్యూస్ సూర్య: కుడా ఆధ్వర్యంలో కొనసాగుతున్న కాకతీయ మ్యూజికల్ గార్డెన్ పునరుద్ధరణ పనులను త్వరితంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కూడా వైస్ చైర్మన్, జి డబ్ల్యు ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. గురువారం వరంగల్ నగరం లోని కాకతీయ మ్యూజికల్ గార్డెన్ అభివృద్ధి పనుల పురోగతిని అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో కమిషనర్ పరిశీలించారు. కొనసాగుతున్న ఫౌంటెన్ పనులను పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేసి త్వరితంగా గ్రీనరీ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా భద్రకాళి చెరువులో తీస్తున్న పూడికతీతను పరిశీలించి కుడా ఆధ్వర్యంలో మూడు లక్షల క్యూబిక్ మీటర్ల పూడికతీత లక్ష్యం కాగా ఇప్పటివరకు 50 వేల క్యూబిక్ మీటర్లు డిసిల్టేషన్ చేయడం జరిగిందని, వేగవంతంగా లక్ష్యాన్ని సాధించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఖిలా వరంగల్ లోని ఏకాశిల పార్కును కమిషనర్ సందర్శించి నగర ప్రజల



సౌకర్యార్థం పార్కును మరింత అభివృద్ధి చేసి సౌకర్యాలు కల్పించుటకు గాను టాయిలెట్లు, కిచెన్, డైనింగ్ హాల్, ఓపెన్ థియేటర్, కాటేజీలతో పాటు చెరువు చుట్టూ బండ్ ను అభివృద్ధి చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట కుడా ప్రాజెక్టు అధికారి అజిత్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భీమ్రావు తదితరులు ఉన్నారు.

# మోటార్ పంపు కు మరమత్తులు చేపట్టి వినియోగం లోకి తీసుకురండి

### నగర మేయర్ గుండు సుధారాణి కేయూసీ ఫిల్టర్ బెడ్ ఆకస్మిక తనిఖీ

వరంగల్ టౌన్, మార్చి 6, మేజర్ న్యూస్ సూర్య: మోటార్ పంపు కు యుద్ధ ప్రాతిపదికన మరమత్తులు చేపట్టి వినియోగం లోకి తీసుకురావాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కాకతీయ ఫిల్టర్ బెడ్ (కే యు సి) ను మేయర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఫిల్టర్ బెడ్ లో ఇటీవల దెబ్బతిన్న నీటి సరఫరా మోటార్ పంపు ను పరిశీలించి వినియోగం లోకి తీసుక రావడానికి ఇంజనీరింగ్ అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వేసవి కాలం నేపథ్యంలో నీటి సరఫరా లో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని ఫిల్టర్ బెడ్ యందు గత 3 రోజులుగా పని చేయకుండా ఉన్నా మోటార్ ను పరిశీలించి కాంట్రాక్టర్ అధికారులతో మాట్లాడి నీటి కొరత





రాకుండా ముందస్తు గా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎప్పటికపుడు యంత్రాల పని తీరును పరిశీలించాలని నిర్వహిస్తున్న రిజిస్టర్ ను మేయర్ పరిశీలించి సూచనలు చేశారు. ఫిల్టర్ బెడ్ లో గల పురాతన నీటి పంపింగ్ స్టేషన్ ను మేయర్ పరిశీలించి ప్రస్తుతం పని తీరు ను అడిగి తెలుసుకున్నారు.ఫిల్టర్ బెడ్ ఆవరణ లో వృథాగా ఉన్న పైప్ లను గమనించి అవసరమైన చోట పైప్ లైన్ ల ఏర్పాటు లో వినియోగించాలని అధికారులకు సూచించారు. ఫిల్టర్ బెడ్ ఆవరణ లోగల రాణి రుద్రమ చిత్రం గల ప్రాంతం లో గులక రాళ్ళ ను ఆకర్షణీయం గా తీర్చిదిద్ది హార్టికల్చర్ వారి సహకారం తో ఆ ప్రాంతం లో గ్రీనరీ ఏర్పాటు చేయాలని మేయర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఈ ఈలు మహేందర్, మాధవి లత, సంతోష్ బాబు, డి ఈ రాజ్ కుమార్, ఏఈలు హరికుమార్, సరిత తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్యానికి దంతాలు ముఖ్యం



## జాతీయ దంతవైద్యుల దినోత్సవాన్ని జరుపుకోవడం మన చిరునవ్వు సంరక్షకులను గౌరవించడం

### 5కె రన్ జెండా ఊపి ప్రారంభించి, రన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ ,మార్చి 6 ,మేజర్ న్యూస్ సూర్య: ఆరోగ్యానికి దంతాలు ముఖ్యమని దంత వైద్యుల దినోత్సవాన్ని జరుపుకోవడం మన చిరునవ్వు సంరక్షకులను గౌరవించడమేనని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారంజాతీయ దంత వైద్యుల దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5కె రన్ (వోల్కాథాన్) కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 6న జరుపుకునే జాతీయ దంత వైద్యుల దినోత్సవం, నోటి ఆరోగ్యం, పరిశుభ్రత గురించి అవగాహనను గణనీయంగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. మంచి నోటి ఆరోగ్యాన్ని కాపాడు కోవడానికి, నోటి వ్యాధులను నివారించడానికి అవిశ్రాంతంగా పనిచేసే దంతవైద్యులు మరియు దంత నిపుణుల




సహకారాన్ని ఈ ప్రత్యేక దినోత్సవం గౌరవించుకోవడం మన భాధ్యత అని గుర్తు చేశారు. ఇది ప్రజలు క్రమం తప్పకుండా దంత తనిఖీలు, బ్రషింగ్, ఫ్లాసింగ్తో సహా ముఖ్యమైన నోటి పరిశుభ్రత పద్ధతులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వరంగల్ నగర ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ఇండియన్ డెంటిస్ట్ అసోసియేషన్ జిల్లా కమిటీకి, సభ్యులకు, వైద్యులకు ఎమ్మెల్యే నాయిని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# పేదల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### అన్ని వర్గాల ప్రజలను ఆదరించి అభివృద్ధి పరచడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

### ఎమ్మెల్యే రేవూరి తోనే పరకాల అభివృద్ధి

పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ

పరకాల, మార్చి 06, మేజర్ న్యూస్ సూర్య: పేదల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమ ని , అన్ని వర్గాల ప్రజలను ఆదరించి అభివృద్ధి పరచడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని పరకాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ అన్నారు. గురువారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు లో బండి శ్రీధర్





ఆధ్వర్యంలో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న సోదా రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన ఆరు పథకాలను అమలు చేయడమే కాంగ్రెస్ పార్టీ యొక్క ఉద్దేశమని తెలిపారు. కానీ కొన్ని పార్టీలు పని గట్టుకొని కాంగ్రెస్ పార్టీ మీద బురదజల్లే కార్యక్రమం చేస్తుందని వాటిని తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ అని కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్ని వర్గాల పేదలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, ఎఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కుంకుమేశ్వరస్వామి దేవాలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వర్ రావు, ఎండి రంజాన్, చిన్నాల గోనాథ్, ఒంటేరు రాంమూర్తి, పావుశెట్టి వెంకటేశ్వర్లు, మడికొండ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్, పంచగిరి జయ మ్మ, ఏకు రాజు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జనగామ అర్బన్, మార్చి 6, మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 16వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పర్యటన నేపథ్యంలో గురువారం రఘునాథ్ పల్లి మండలం గోవర్ధనగిరి గ్రామ పరిధిలోని జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న స్థలన్ని సీఎం సభా ఏర్పాట్ల కోసం మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సభా ఏర్పాట్లకు అనువుగా ఉంటుందా, ప్రధాన వేదిక ఎక్కడ ఏర్పాటు చేయాలి, పార్కింగ్ ఎక్కడ ఉండాలి అనే అంశాలపై అధికారులు, నాయకులతో చర్చించారు. కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే నాగరాజు



పర్వతగిరి (మార్చ్ 6 )సూర్య న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు పక్షపాతి ప్రభుత్వం రైతు కళ్ళలో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.గతంలో ఏదైతే రైతులకు మాట ఇచ్చినట్లే ఎస్సారెస్పీ నీటిని తెప్పించినట్లు వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు. తెలిపారు.వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం రోళ్ళకల్లు గ్రామ ఆకేరు వాగు పరివాహక ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించేందుకు వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మండలంలోనీ కెనాల్ కాలువలను పరిశీలించారు.. ఈ సందర్శనలో ఉప్పరపల్లి గ్రామం నుండి కెనాల్ ద్వారా రోలకల్లు రావూరు గ్రామాల మీదుగా ప్రవహించే ఆకేరు వాగులోకి సాగునీరు నిరంతరంగా అందేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు రైతులకు నీటి కొరత సమస్య తలెత్తకుండా ఉండేందుకు, ఎస్సారెస్పీ లేబర్తి ,బొక్కల గూడెం గ్రామాలలో కాలువలకు స్వంత ఖర్చుతో మిషన్ తెప్పించి కాలువలను శుభ్రపరిచి నీటి ప్రవాహాన్ని మెరుగుపరిచేలా చర్యలు చేపట్టారు. దీంతో, ఆయా ప్రాంతాల్లోని వ్యవసాయ భూములకు సమృద్ధిగా నీరు శుక్రవారం నుండి అందుతుంది...వర్ధన్నపేట కోనారెడ్డి చెరువుకు ఫీడర్ ఛానల్ ద్వారా వెళ్లే మార్గంలోన కాలువను శుభ్రం చేయించారు , ఎస్సారెస్పీ కెనాల్ కాలువలో కొన్ని ప్రాంతాల్లో మట్టి కట్టలు ఏర్పడటం వల్ల వర్ధన్నపేట నియోజకవర్గం వైపు నీటి ప్రవాహం సరిగ్గా జరగడం లేదని గుర్తించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు, స్వంత ఖర్చుతో హిటాచి మెషిన్ ఏర్పాటు చేసి, ఆ మట్టికట్టలను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకున్నారు. ఈ కృషితో, నీటి ప్రవాహం పునరుద్ధరించబడింది మరియు రైతులకు సాగునీరు నిరాటంకంగా అందే పరిస్థితి ఏర్పడింది..ఎమ్మెల్యే నాగరాజు గార్ల కృషి వల్ల కాలువల ద్వారా నీరు నిరంతరాయంగా అందుతుందన్న ఆనందంతో, స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా రైతుల సంక్షేమానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వారు హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు, పాల్గొని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. రైతులకు ఎప్పుడూ అండగా ఉంటామన్న సంకల్పాన్ని ఎమ్మెల్యే నాగరాజు వ్యక్తం చేశారు.

# విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు స్టాలిన్

### ఎస్ఎఫ్ఐ టెన్త్ టాలెంట్ టెస్ట్ మండల విజేతగా

### శారద హై స్కూల్ విద్యార్థి నేరెళ్ల వంశీ




పరకాల ,మార్చి 6, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు స్టాలిన్ అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని ప్రభుత్వ గరల్స్ హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో టెన్త్ టాలెంట్ టెస్ట్ విజేతల బహూకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు స్టాలిన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే ప్రయత్నంగానే ప్రతి సంవత్సరం టెన్త్ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తుందని తెలిపారు. విద్యార్థులంతా తమ తల్లిదండ్రుల ఆశయాలను గురువుల




ఆధ్వర్యంలో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. సమాజంలోని సామాజిక రుగ్మతలకు అసమానతలకు వ్యతిరేకంగా వాటి పరిష్కారానికి పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల స్థాయి మొదటి బహుమతి గెలుచుకున్న శారద హై స్కూల్ విద్యార్థి నేరెళ్ల వంశీకి , రెండవ బహుమతి మల్కపేట సోషల్ వెల్ఫేర్ విద్యార్థి కే శ్రీజ లకు శాలువాతో సత్కరించి ఎగ్జామ్ ప్యాడ్, షీల్ ను బహూకరించారు. అలాగే పాఠశాల స్థాయి లో పాల్గొన్న వివిధ విద్యార్థులకు లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఎల్ సిరి, ఎస్సార్ స్కూల్ టి దీప్తి, గరల్స్ హై స్కూల్ కీర్తన, ఆత్మకూర్ సోషల్ వెల్ఫేర్ ఎం త్రివేణి, శారదా స్కూల్ షేక్ హసన్, బాయ్స్ హై స్కూల్ రవితేజ, బాలాజీ స్కూల్ నుండి జి. సాయి, చైతన్య స్కూల్ నుండి రక్షిత లను గరల్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ మధు చేతుల మీదుగా అలాగే పాఠశాల ఉపాధ్యాయుల చేతుల మీదుగా ఎగ్జామ్ ప్యాడ్, షీల్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ ,పరకాల మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్, పరకాల పట్టణ అధ్యక్షులు బొచ్చు ఈశ్వర్ , ఉపాధ్యాయులు పుష్ప, రమాదేవి, సాంబయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు

## కొనసాగుతున్న గోటి గోటి తలంబ్రాల కార్యక్రమం



గణపురం రూరల్ మార్చి 06 మేజర్ న్యూస్ సూర్య: ధర్మ రావు పేట ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో గోటి తలంబ్రాల కార్యక్రమం 30 రోజులు దాటింది ఉమా మహేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో మార్చి 4 మంగళవారం నాటికి 30 రోజులు పూర్తయి ఇంకా కొనసాగుతోంది సజావుగా ఈ కార్యక్రమం ఒక యజ్ఞంలా సాగుతుందని ఉమామహేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో ధర్మారావుపేట



తో పాటు బసవరాజు పల్లి 1000 క్వాటర్స్ ములుగు జిల్లాలోని కాశీంధేవ్ పేట గ్రామం నుండి 200 మంది భక్తులతో ఈ గోటి తలంబ్రాల కార్యక్రమం ముందుకు పోతుందని ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.

# మిర్చి పంటకు చట్టబద్ధత కల్పించాలి

### క్వింటా మిర్చికి 25000 ఇవ్వాలి

### మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి

వెంకటాపురం నూగూరు మార్చి 6 సూర్య మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం మిర్చి పంటకు చట్టబద్ధత కల్పించి క్వింటా మిర్చి పంటను 25 వేల రూపాయలకు కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ డిమాండ్ చేశారు వెంకటాపురం మండల కేంద్రంలో గురువారం నాడు చిట్టెం ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన మిర్చి రైతుల జిల్లా స్థాయి సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు తెలంగాణ రాష్ట్రంలో ఈ ప్రాంతం మిర్చి పంటకు ప్రసిద్ధి గావించిందన్నారు మిర్చి పంట సాగు చేస్తున్న రైతులకు గత రెండు సంవత్సరాలుగా తీవ్రమైన నష్టాలు చవిచూడాల్సి వస్తుందన్నారు గత సంవత్సరం నుండి మిర్చి పంటకు ధర ఎందుకు పడిపోతుంది, పరిష్కారం ఎవరు చూపాలి అని ప్రశ్నించారు ఆహార పంటలలో మిర్చి పంటను కేంద్ర ప్రభుత్వం చేర్చలేదని వెంటనే ఆహార పంటల జాబితాలోకి చేర్చాలని డిమాండ్ చేశారు ప్రపంచంలో పది దేశాల్లో మాత్రమే మిర్చి పంటను సాగు చేస్తున్నారని అటువంటి పంటకు ధర కల్పించడంలో బిజెపి ప్రభుత్వం వైఫల్యం చెందింది అని ఆరోపించారు మిర్చి రైతులు చాలా ధైర్యంతో ఒకవైపు రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న ప్రభుత్వాలు మరోవైపు నల్లి, తెగుళ్లు, వాతావరణంలో వస్తున్న మార్పులతో యుద్ధాలు చేస్తూ స్థిరంగా లేని మార్కెట్లో మిర్చి సాగు చేయటం ఆశ మాసి పని కాదని అన్నారు రాష్ట్రంలో సాగుకు లక్ష నుండి వరకు మూడు లక్షల



వరకు పెట్టుబడులవుతున్నాయని కొద్దిమంది పురుగు మందుల వ్యాపారులు రేట్ల విషయంలో రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు మార్కెట్లలో దళారులు బస్తాకు రెండు నుంచి ఆరు రూపాయలు కాజేస్తున్నారని విమర్శించారు ప్రతినిత్యం మన ప్రధానమంత్రి విదేశాలు తిరగడం ఆదాని అంబానీల కోసం ఒప్పందాలు చేసుకోవడం తప్ప ఇతర దేశాలకు మిర్చి పంటను ఎగుమతి చేయించి అంశాన్ని పట్టించుకోవడంలేదని ఎదేవా చేశారు బిజెపి మోడీ పాలలో 1.74 వేలమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని చేశారు ప్రతిరోజు మన దేశంలో 34 మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడం తీవ్రమైన ఆందోళనకు గురి కావలసిన అంశమని అన్నారు మిర్చి పంట సాగు




ద్వారా ఉపాధి లభిస్తుందని విదేశీయ మారక ద్రవ్యం పెరుగుతుందని గుర్తు చేశారు పొగాకు పసుపు బోర్డులు వలె రాష్ట్రంలో మిర్చి బోర్డును కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు భవిష్యత్తులో కంపెనీ వ్యవసాయం, కాంట్రాక్టు వ్యవసాయాలు ఐక్యతతో సంఘటితంతో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు రైతు సంఘం రాష్ట్ర నాయకులు తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న పత్తి వేరుశెనగ రైతులు తీవ్రంగా నష్టపోయారని వారికి కేరళ ప్రభుత్వం తరహాలో ప్రైవేట్ అప్పులను కూడా డిమాండ్ చేశారు సిపిఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు రైతు సంఘం జిల్లా నాయకులు ఎండి గఫూర్ ఆగి రెడ్డి పార్టీ మండల కార్యదర్శి జ్ఞానం వాసు సిఐటి జిల్లా అధ్యక్షులు ఎం దావూద్ కట్ల చారి తదితరులు పాల్గొన్నారు

# కడియం శ్రీహరిని తిట్టే హక్కు బిఆర్ఎస్ కే ఉంది



### కక్ష సాధింపు చర్యలు మానకపోతే కడియం శ్రీహరిని నియోజకవర్గం నుండి తరిమేస్తాం

ధర్మసాగర్ మార్చి 6 (మేజర్ న్యూస్); స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే ,మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరిని తిట్టే హక్కు బిఆర్ఎస్ పార్టీకే ఉందని రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన కడియం శ్రీహరి తన వైఖరి మార్చుకోవాలని పార్టీ కార్యకర్తలను హింసిస్తే చూస్తూ ఊరుకోమని రాజయ్య హెచ్చరించారు. టిఆర్ఎస్ పార్టీ ఓట్లతో గెలిచి కండువాని పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీలో తిరుగుతున్నానని అంటూ బిఆర్ఎస్ పార్టీకి ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండానే కాంగ్రెస్ లో కొనసాగడం సిగ్గుచేటని ఆయన ఎద్దేవా చేశారు. ఓట్లు మావి సీట్లు మీవా  అన్నచందంగా కడియం శ్రీహరి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఓట్లతో గెలిచి సిగ్గు విడిచి తన కూతురి కోసం పార్టీ మారడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఓట్లు వేసిన కార్యకర్తలను తన చెప్పు చేతుల్లో పెట్టుకోవడానికి వివిధ స్థాయిలో బడుగు బలహీన వర్గాల వారిపై కేసులు నమోదు  చేయిస్తూ, మ్యాన్ హ్యాండింగ్ చేపిస్తున్నారని ఆయన తీవ్రంగా



విమర్శించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్  ప్రభుత్వం స్టేషన్ గణపుర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నయా పైసా కేటాయించలేదని తాను ఏదో నియోజకవర్గ అభివృద్ధి కోసం వందల కోట్లు మంజూరు చేయించానని గ్లోబల్స్ ప్రచారం చేస్తున్నారని అన్నారు. గతంలో జీవో నెంబర్ 432 ప్రకారం 100 పడకల ఆసుపత్రి 37 కోట్లతో మంజూరి అయిందని ఆ సుపత్రికి నేనే నిధులు పట్టుకొచ్చానని చెప్పడం నియోజకవర్గం ప్రజలను అవమానపరిచినట్లే అని ఆయన అన్నారు. టిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ నాటి ముఖ్యమంత్రి ఈ నిధులను మంజూరు చేశారని ఆయన జీవో ప్రతిని విలేకరులకు చూపించారు. చేసిన పనులకు నిధులు సమకూర్చాల్సిన కాంగ్రెస్ నేటికీ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం లేదని ఆయన విమర్శించారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో 104 కోట్ల రూపాయలతో సాగునీరు త్రాగునీటి అవసరాల కోసం ఈగో ప్రాంతాలకు గోదావరి నదీ జలాలను గత ప్రభుత్వ హయాంలోనే టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశామని ఆ పనులను సైతం తానే చేపించినట్టుగా చూపిస్తూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. స్టేషన్ఘన్పూర్ ను మున్సిపాలిటీగా చేసింది ముమ్మాటికి బీఆర్ఎస్ ప్రభుత్వమేనని రాజయ్య అన్నారు. టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి వచ్చిన సమయంలో కడియం శ్రీహరి 6 గ్యారంటీలను 420 హామీలను అమలు చేయాలని చేతకాకపోతే ప్రజలకు క్షమాపణ చెప్పి ఎమ్మెల్యే గిరికి రాజీనామా చేయాలని రాజయ్య డిమాండ్ చేశారు.  కండువా మాది, జెండా మాది, కడియం శ్రీహరికి ఓట్లు వేసింది మా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలని రాజయ్య మరోసారి గుర్తు చేశారు. తల్లి లాంటి పార్టీని వెన్నుపోటు పొడిచి నీవు కన్నా కూతురి కోసం పార్టీని తాకట్టుపెట్టి ఎంపీ టికెట్ తెచ్చుకొని బిడ్డ కోసం టిఆర్ఎస్ పార్టీని నట్టేట ముంచింది కడియం శ్రీహరి కాదా అని రాజయ్య ప్రశ్నించారు. అధికారం లేకుండా పది సంవత్సరాలు పిచ్చి పట్టిన వాడిలా తిరిగావని ఆ రోజులు మరోసారి గుర్తు చేసుకోవాలని రాజయ్య అన్నారు. టిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యేగా ఉంటున్న నీవు నీ కూతురును ఎంపీ చేయకముందు నీకు పార్టీ ఏం అన్యాయం చేసిందని ఆయన ప్రశ్నించారు. నీకున్నఅనుభవంతో నీవేమీ అందలం ఎక్కలేదని నిన్ను పార్టీ గుర్తించి రెండుసార్లు ఎమ్మెల్సీగా, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా అన్ని పదవులు ఇచ్చినప్పటికీ వెన్నుపోటు రాజకీయాలతో పార్టీ మారి పార్టీలో ఉన్న కార్యకర్తలను హింసిస్తున్నాడం ఎంతవరకు సమంజసం అని రాజయ్య ప్రశ్నించారు. కడియం శ్రీహరి చాప్టర్ క్లోజ్ అని నియోజకవర్గ ప్రజలు ఆలోచిస్తున్నారని నీవు కనుక మరోసారి ఎన్నికల్లో నిలబడితే నిన్ను బొంద పెడతారని ఆయన అన్నారు. కడియం శ్రీహరికి ప్రజాస్వామ్యం విలువలు లేవని రాజ్యాంగం ఇచ్చిన హక్కును కాల రాస్తున్నాడని ఆయన తీవ్రంగా విమర్శించారు. 1994 నుండి 2004 వరకు తెలుగుదేశం ప్రభుత్వంలో స్టేషన్ఘన్పూర్ లో నిన్ను ఎన్కౌంటర్ స్పెషలిస్ట్ గా పేరు పెట్టారని అన్నారు. దళిత దొరగా నిన్ను మావోయిస్టులు పిలిచారని, నాటి పత్రికల్లో నిన్ను ఖల్నాయక్ గా చిత్రీకరించారన్న విషయాన్ని ఇంకా స్టేషన్ఘన్పూర్ ప్రజలు మర్చిపోలేదని రాజయ్య గుర్తు చేశారు. గతాన్ని మర్చిపోతే భవిష్యత్తు ఉండదన్న విషయం శ్రీహరి గుర్తుంచుకోవాలని రాజయ్య విమర్శించారు.

### సిఐ ప్రవీణ్, ఎస్ఐ జానీ పాషలకు రాజయ్య హెచ్చరిక

ధర్మసాగర్ మండల కేంద్రంలో సిఐగా పనిచేస్తున్న ప్రవీణ్ కుమార్, ఎస్సై జానీ పాషలను మాజీ ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య తీవ్రంగా హెచ్చరించారు. కడియం శ్రీహరి మాటలు పట్టుకుని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను చిత్రహింసలకు గురి చేస్తే చూస్తూ ఊరుకోమని ఆయన అన్నారు. ధర్మసాగర్ మండలం జానకిపురం గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు కురుసపల్లి రమేష్ ను పోలీస్ పిలిపించి చిత్రహింసలకు గురిచేసి థర్డ్ డిగ్రీ ఉపయోగించడాన్ని ఆయన తీవ్రంగా తప్పు పట్టారు. కడియం శ్రీహరి శాశ్వతంగా ఎమ్మెల్యేగా ఉండరాన్న విషయాన్ని సదరు పోలీసులు గుర్తుంచుకోవాలని ఆయన హెచ్చరించారు. కడియం శ్రీహరి అనుచరగణం తోపాటు కడియం శ్రీహరి చెప్తే మీరు ఎవరినైనా కొట్టే హక్కు కల్పించుకుంటారా ఇది రాజ్యాంగానికి విరుద్ధం కాదా అని రాజయ్య తన ఆగ్రహాన్ని వెలిబుచ్చారు. కూసపల్లి రమేష్ శివరాత్రి రోజున పోలీసులు ఏర్పాటుచేసిన బ్యానర్ పై ( దొంగలున్నారు జాగ్రత్త) అనే కామెంట్ చేసి రాజకీయ దొంగలున్నారు అని వ్రాసినందుకే పోలీసులు చిత్రహింసలు గురి చేసినట్లు బాధితుడు రమేష్ విలేకరులకు తెలియజేశారు. ఈ విషయంలో పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకొని  ఉన్నతాధికారులైన సిపి, డిఐజి, ఐజి ల వరకు లిఖితపూర్వకంగా ఎస్ఐ,సీఐ ల పై చర్యలు తీసుకునేంత వరకు పోరాడుతామని రాజయ్య హెచ్చరించారు. టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త అయిన కూసపల్లి రమేష్ భార్యను, తల్లిని తిట్టే హక్కు మీకు ఎవరు ఇచ్చారు మీరు యూనిఫాంలో ఉన్న పోలీసులైతే అన్ని వర్గాల వారిని సమానంగా చూడాలని అవసరమైతే కేసులు పెట్టాలి తప్ప చిత్రహింసల గురిచేయ రాదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అవలంభిస్తుంటే మీరు మాత్రం ఎమ్మెల్యే తొత్తులుగా మారి ఆయనకు ఓటు వేసిన వారిని చిత్రహింసల గురిచేయడం సరికాదని స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో పోలీసులతో కడియం శ్రీహరి తప్పుడు కేసులు పెట్టించడం చిత్రహింసల గురి చేయించడం కొత్త ఏమీ కాదని వాటిని ఎలా ఎదుర్కోవాలో మాకు తెలుసని రాజయ్య పోలీసులకు సవాల్ విసిరారు.ఈ సమావేశంలో ధర్మసాగర్ మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు కర్ర సోమిరెడ్డి, మండల కోఆర్డినేటర్ లాల్ మహమ్మద్, మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు,పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు ప్రభుదాస్, మండల అధికార ప్రతినిధులు వేరే హరీష్, బైరపాక జోజి, మాజీ ఎంపిటిసిలు బొడ్డు శోభ, రవీందర్, దేవేందర్ రావు, బాలరాజు, విజయ్, మాచర్ల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మధుసూదన్

### జాతరలో వైద్య శిబిరాల ఏర్పాటు పై సమీక్షా సమావేశం

రేగొండ,మార్చి 06,మేజర్ న్యూస్ (సూర్య): కొడవటంచ బ్రహ్మోత్సవాల సందర్భంగా జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మధుసూధన్ అన్నారు. జాతరలో వైద్య శిబిరాల ఏర్పాటుపై గురువారం మండల కేంద్రంలోని పీహెచ్సీలో వైద్యాధికారి డాక్టర్ హిమబిందు ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ.. కోటంచ జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. జాతరలో భక్తులకు 24 గంటలు వైద్య సేవలు కల్పిస్తామని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం జాతరలో రెండు అంబులెన్స్లను అందుబాటులో ఉంచనున్నామని తెలిపారు.వారం రోజుల పాటు సాగే ఈ జాతరలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని,వైద్యులు సిబ్బందితో పాటు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలియజేశారు. జాతీయ సాంక్రమిక వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా బిపి,షుగర్ వ్యాధి గ్రస్తులని గుర్తించి చికిత్స అందించాలని,వారికి వైద్య పరీక్షలు చేసి



ఆన్లైన్లో నమోదు చేయాలని మధుసూధన్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పీహెచ్సి వైద్యాధికారి డా.కె హిమబిందు, ఏంసిహెచ్పి వైద్యులు, ఏఎన్ఎంలు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి

రాయపర్తి, మార్చి 6(మేజర్ న్యూస్ సూర్య):మండలంలోని  గన్నారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ  నాయకులు గడ్డం ఏలియా కూతురు శ్రీ సృజన – ప్రశాంత్, బురహన్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు అలకుంట్ల శ్రీనివాస్ కుతురు ఆశ్రిత – అరుణ్ కుమార్ ల వివాహ వేడుకలో గురువారం మాజీ మంత్రి పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు కానుకలను అందజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రంగు కుమార్ గౌడ్,కుక్కల భాస్కర్,అశ్రఫ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

### ఆట వస్తువులను అందజేసిన ఎస్సై లింగారెడ్డి



పాలకుర్తి మార్చ్ 06 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో పాలకుర్తి ఎస్సై మేకల లింగారెడ్డి విద్యార్థినిలు ఆడుకోవడానికి మూడు చెస్ బోర్డులు మరియు క్యారం బోర్డులు అందించినారు.ఈ సందర్భంగా ఎస్సై లింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిలు చదువుతోపాటు ఆటలలో ముందుండాలని ఈ విధంగా ఉన్నప్పుడే శరీరకంగా మానసికంగా దృఢంగా ఉంటారని ఆయన అన్నారు. అదేవిధంగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ నవీన మాట్లాడుతూ ఎస్సై లింగారెడ్డి గారు గతంలో విద్యార్థులు ఆడుకోవడానికి వాలీబాల్ మరియు నెట్ కూడా అందించినారు, మళ్ళీ ఇప్పుడు మూడు చెస్ బోర్డులు క్యారం బోర్డ్స్ అందించడం అభినందనీయమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీమంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి మార్చ్ 06 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన మాజీ గ్రామ సర్పంచ్ సంపతి ధనలక్ష్మి శ్రీపాల్ రెడ్డి ప్రథమ పుత్రుడు మరియు భారత రాష్ట్ర సమితి మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉరుమడ్ల నర్సిరెడ్డి కూతురు వివాహం, బమ్మెర గ్రామ పార్టీ నాయకుడు బత్తిని దేవయ్య కూతురు నవ్య మరియు రాజుల పాలకుర్తి మండల కేంద్రం లో వివిధ వేదికలల మందిరలల్లో జరగగా, అదేవిధంగా శాతాపురం గ్రామానికి చెందిన గాదరి ఎల్లయ్య కూతురు వివాహం శాతాపురం గ్రామంలో జరగగా నూతన వధూవరులను రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీర్వదించారు.ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్,మాజీ జడ్పీటీసీ పూస్కూరి శ్రీనివాస్ రావు, పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, మండల నాయకులు దార శంకరయ్య, పాలకుర్తి పార్టీ పట్టణ అధ్యక్షుడు కదుదుల కర్ణాకర్ రెడ్డి, జోగు గోపి, రాజు,మల్లేష్,మహేందర్ నాయక్,మరియు మండల మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

### ఎల్ఆర్ఎస్ రాయితీ సద్వినియోగించుకోవాలి - ఎంపీడీవో విజయ



మరిపెడ,మార్చి 06,మేజర్ న్యూస్(సూర్య):ఓపెన్ ప్లాట్ల క్రమబద్ధీకరణకు 2020లో అప్పటి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఎల్ఆర్ఎస్ లో దరఖాస్తు చేసుకున్నవారు నదు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ ఎంపీడీవో విజయ సూచించారు.గురువారం ఆమె మరిపెడ మండల కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మరిపెడ మండలంలో మొత్తం 647 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు ఉన్నాయని వాటి కోసం కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామన్నారు.హెల్ప్ డెస్క్ నందు ఓ సీనియర్, జూనియర్ అసిస్టెంట్,ఓ ఆపరేటర్ విధుల్లో ఉంటారన్నారు. మండలంలోని నేడు పురుషోత్తమయాగూడెంలో 73 దరఖాస్తులుండగా,ఎల్ ఆర్ ఎస్ సేకరణ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ప్రభుత్వ ధరలను అనుసరించి ఎల్ ఆర్ఎస్ పన్ను ఉంటుందని, అనధికార లే అవుట్ల వివాదాలను పరిష్కరించేందుకు ఎల్ ఆర్ఎస్ దోహద పడుతుందన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీల గెలుపుతో పాలకుర్తిలో విజయోత్సవ సంబరాలు



పాలకుర్తి మార్చ్ 06 మేజర్ న్యూస్ (సూర్య)కరీంనగర్ -మెదక్ -ఆదిలాబాద్ -నిజామాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మరియు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ లుగా మల్కా కొమరయ్య మరియు అంజి రెడ్డి గెలుపుతో భారతీయ జనతా పార్టీ పాలకుర్తి మండల కమిటి ఆధ్వర్యంలో భాజపా శ్రేణులు టపాకాయలు కాల్చి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మారం రవికుమార్ అధ్యక్షతన భాజపా రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ మల్క కొమరయ్య గారు, అంజిరెడ్డి గారు గెలువటం తో దాదాపు తెలంగాణలో 40 శాసనసభ స్థానాలలో ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్లు ,మేధావులు భారతీయ జనతా పార్టీని ఆదరించారని దానితో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ మొదటి స్థానంలో ఉందని రాబోయే రోజుల్లో మొత్తం తెలంగాణలో కూడా ప్రజలు భారతీయ జనతా పార్టీని ఆదరిస్తారని ,అత్యధిక స్థానాలలో భాజపాను గెలిపించి అధికారంలోకి వచ్చే విధంగా చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్,ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు పెనుగొండ సోమేశ్వర్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సమ్మయ్య చారి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మామిళ్ల వెంకన్న, మాజీ ఎంపీటీసీ సభ్యులు అనుముల ఎల్లయ్య. పట్టణ అధ్యక్షులు సంతోష్, సొసైటీ డైరెక్టర్ ఈర్ల రాజు, బీజేవైఎం జిల్లా నాయకులు పూజారి మహేష్, గిరిజన మర్చ మండల అధ్యక్షులు రవి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కదురు మహేందర్,నజీర్, భాస్కర్ అశోక్ సైదులు వంశీ వెంకన్న బూతుఅధ్యక్షులు సుధాకర్, బెల్లి సతీష్, వేమునూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర పర్యటనకు వెళ్ళిన పాలకుర్తి పాఠశాల విద్యార్థులు







పాలకుర్తి మార్చ్ 06 మేజర్ న్యూస్ (సూర్య)విద్యార్థి దశ నుండే శాస్త్ర సాంకేతిక రంగాలలో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవడానికి గాను పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ పాలకుర్తి పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా వేయి స్తంభాల గుడి, రామప్ప దేవాలయం, భద్రకాళి దేవాలయం, లక్నవరం, నిట్ వరంగల్ మరియు ముల్కనూరు మహిళా పాల ఉత్పత్తి కేంద్రం ను సందర్శించారు. నిట్ లో ఉన్నటువంటి వివిధ విభాగ అధిపతులు విద్యార్థులకు ఆయా విభాగాలలో జరుగుతున్న విద్యాబోధన శాస్త్ర ప్రగతికి సంబంధించిన అంశాలను ఎగ్జిబిట్స్ రూపంలో ప్రదర్శించారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలకు నిట్ ప్రొఫెసర్లు సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు అత్యున్నత ప్రమాణాలతో కూడిన శాస్త్రీయ ప్రగతిని గురించి అవగాహన చేసుకున్నారు. తాము కూడా భవిష్యత్తులో ఇలాంటి కళాశాలలో చదివి దేశ ప్రగతికి భాగస్వామ్యం కావాలని సంకల్పంతో ఉన్నామని విద్యార్థులు తెలిపారు. అనంతరం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడుతున్న ముల్కనూరు సహకార సంఘం పాల డైరీ ని సందర్శించారు. సంఘంలోని అధికారులు పాలను సేకరణ దశ నుంచి ప్యాకింగ్ వరకు జరుగుతున్న వివిధ శాస్త్రీయ విధానాలను విద్యార్థులకు ప్రత్యక్షంగా అవగాహన కలిగించారు. పాశ్చరైజేషన్ విధానంతోపాటు పాల ఉత్పత్తులను ఎక్కువ కాలం నిలువ ఉంచే విధానాలపై అవగాహన కలిగించారు. పాడి పరిశ్రమ స్వయం సహాయక సంఘాలకు ఎలా అభివృద్ధికి తోడ్పడుతుందో విద్యార్థులు అవగాహన చేసుకున్నారు. అనంతరం వేయి స్తంభాల దేవాలయంలోని కాకతీయ శిల్పకళా వైభవాలను కళాకృతులను, వేయి స్తంభాల గుడి ప్రత్యేకత నాటి శిల్పుల శిల్ప రీతులను నాట్యమంటపము చతుర్ముఖంగా ఉన్న దేవాలయ ప్రాధాన్యతను, రామప్ప దేవాలయం విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఇటీవలే పునరుద్ధరించబడిన వేయికాళ్ళ నాట్య మండపములు చూసి విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. వెయ్యి సంవత్సరాలకు క్రితమే భూకంపాలను తట్టుకునే విధంగా సాండ్ టెక్నాలజీ ఉపయోగించి భూకంపాలను తట్టుకునే విధంగా నిర్మించిన కట్టడాల యొక్క ప్రత్యేకతను విద్యార్థులు కొనియాడారు. దేవాలయంలోని వివిధ నాట్య భంగిమలు పైకప్పుకు చెక్కిన శివపార్వతుల కళ్యాణ వైభవ కట్టాలను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు.అనంతరం చారిత్రక భద్రకాళి దేవాలయం ప్రాంగణమును చేరుకొని చాళుక్యుల కాలము నుండి వెలిసిన ఉన్న భద్రకాళి అమ్మవారు దేవాలయ విశిష్టతను ప్రత్యేకతను స్వయంగా తిలకించి ఆశ్చర్యానందభూతికి లోనయ్యారు. విశాలమైనటువంటి తటాకము ఒడ్డున ఉన్నటువంటి దేవాలయ ప్రకృతి పరిసరాలు విద్యార్థులను పులకితం చేశాయి.విద్యార్థులకు ఆయా ప్రదేశాల ప్రత్యేకతను చారిత్రక నేపథ్యమును అవగాహన కలిగించారు. విద్యార్థుల వెంట ప్రధానోపాధ్యాయురాలు పి శోభారాణి, ఇంచార్జ్ ఉపాధ్యాయులు ఒరుగంటి రమేష్, అశోక్ కుమార్, రవికుమార్, వెంకటయ్య, బలరాం, తమ్మి మధు, మరియ,జ్యోత్స్న,అన్నపూర్ణ, శోభ సుమత, మెహర్ నిషా బేగం, మాలతి, అశోక్ ఉపాధ్యాయ బృందము పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి.



పెద్దవంగర, మార్చి 6, (సూర్య న్యూస్)పెద్దవంగర మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దుంపల శ్యామ్ మనువడి మొదటి పుట్టినరోజు వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, మండల ఇన్చార్జ్ జయపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గోపాల్ నాయక్, సీతారాం నాయక్, సమ్మయ్య, వేణు, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సమాజం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం

### మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ఫరీద్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 6,మేజర్ న్యూస్ (సూర్య ): ముస్లిం సమాజం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ఫరీద్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ ముస్లిం ప్రజల పట్ల విపరీతమైన ప్రేమ ఉన్నట్టు ప్రకటిస్తూ ముస్లిం సమాజం కొరకు అనేక వాగ్దానాలు చేయడమే కాకుండా మేనిఫెస్టోలో అనేక విషయాలను ప్రకటించిన్నారు.సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన తర్వాత ముస్లిం సమాజం కోసం ఆలోచించకపోగా ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిందన్నారు. ముఖ్యంగా తెలంగాణ వ్యాప్తంగా ఉన్నటువంటి 14,000 మంది ఇమామ్, మౌజన్లకు నెలకు పదివేల రూపాయల జీవన భృతి కల్పిస్తామనిమేనిఫెస్టోలో చెప్పి 5000 కూడా ఇవ్వడం లేదన్నారు. నాలుగు నెలల కాలంగా అది కూడా ఇచ్చిన పాపాన పోలేదని, ముస్లిం సమాజం జరుపుకునే అతిపెద్ద పవిత్రమైన రంజాన్ మాసం ప్రారంభమై న సమయంలో కూడా ఇమామ్, మౌజన్ల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రభుత్వానికి తగదన్నారు.గతంలో ఉమ్మడి జిల్లాలకు రంజాన్ మాసం సందర్భంగా దావత్ ఏ ఇఫ్తార్ నిమిత్తం 30 లక్షల రూపాయల నిధులు వచ్చేవన్నారు. కానీ గత సంవత్సరం నిధులకు గండి కొట్టి ఈ సంవత్సరం కూడా నిధులు మంజూరు చేయకుండా ముస్లిం సమాజం పట్ల సవతి తల్లి ప్రేమను రాష్ట్ర ప్రభుత్వం చూపుతుందన్నారు అంతేకాకుండా పేద ముస్లిం కుటుంబాలకు పండగ సందర్భంగా ఇచ్చే తోఫా లను కూడా అందించలేనంత అసమర్థ స్థితిలో ప్రభుత్వము ఉందన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇమామ్, మౌజన్లకు 10000 రూపాయలు, పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాలు, దావత్ ఏ ఇఫ్తార్ కు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఏర్పడుతున్న కరెంటు కోతల్ని నిలిపివేయాలని, మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే రిపీట్ అవ్వుద్ది

### బిజెపి నాయకుల గెలుపు సంబరాలు



భీమదేవరపల్లి, మార్చి 06(మేజర్ న్యూస్ సూర్య ):స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే సీన్ రిపీట్ అవుతుందని బిజెపి మండల అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్ అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డి గెలుపొందడం పట్ల భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో బిజెపి నాయకులు గురువారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ రామోజ్ శ్రీనివాస్ మాట్లాడుతూ నరేందర్ రెడ్డి ఓటమిపై మంత్రి పొన్నం ప్రభాకర్ బాధ్యత వహించాలన్నారు. కరీంనగర్ ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించి తగిన గుణపాఠం చెప్పారన్నారు. టీచర్ ఎమ్మెల్సీగా మల్కా కొమురయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ గా చిన్నమైల్ అంజిరెడ్డి ని గెలిపించడం పట్ల ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ముల్కనూర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దొంగల కొమురయ్య, పైడిపల్లి పృథ్వీరాజ్, గండు సారయ్య, మాచర్ల కుమారస్వామి, ఊసకోయిల కిషన్, అంబీర్ కవిత, దొంగల వేణు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంతాదునిక వసతులతో విజేత ఇన్ లక్సరీ సిహెచ్ ఆర్ ఆర్





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 6,మేజర్ న్యూస్ (సూర్య ): అత్యంతాదునిక వసతులతో నిర్మితమైన విజేత ఇన్ లక్సరీ సిహెచ్ఆర్ఆర్ సముదాయాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. బి.మురళీ నాయక్ ప్రారంభించారు.గురువారం స్థానిక బైపాస్ రోడ్డులోని చాపల రంజిత్ రెడ్డి కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మురళీ నాయక్, డా. చాపల రంజిత్ రెడ్డి ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. నిర్వాహకులు జయంత్ రెడ్డి, నందకుమార్ రెడ్డి, రాజేష్ రెడ్డిలు ఎమ్మెల్యేకు పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతున్న మహబూబాబాద్ ప్రజలకు విజేత ఇన్ లక్సరీ రూమ్స్ అందుబాటులోకి రావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో హైదరాబాద్ సిటీని తలపించే రీతిలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రూమ్స్ ఉన్నాయని అన్నారు. ఇక్కడికి వచ్చే టూరిస్టులకు, వీఐపీలకు స్పెషల్ సూట్స్ కూడా ఉపయోగపడతాయని నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.ఈకార్యక్రమంలో డా. ప్రమోద్ రెడ్డి, డా. జగన్మోహన్ రావు, డా. అన్నపూర్ణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శంతన్ రామరాజు, గోనె శ్యామ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సమాజాన్ని మార్చే శక్తి స్త్రీలకే ఉంది

### - కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి



మరిపెడ,మార్చి 06,మేజర్ న్యూస్(సూర్య):ఏప్రిల్ మాసాన్ని మహనీయుల మాసంగా ప్రకటించుకొని మహాత్మా జ్యోతి రావు పూలే,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సభలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని,ఈ సమాజాన్ని మార్చే శక్తి స్త్రీకి మాత్రమే ఉందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి గుర్తు చేశారు. మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో కెవిపిఎస్ మహిళ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు.ఈ సమావేశానికి జినక సుజాత అధ్యక్షత వహించగా దుడ్డెల రామ్మూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర అనంతరం స్త్రీలకు పురుషులతో సమానంగా హోదా కల్పించే లక్ష్యంతో దేశంలో వివిధ ప్రణాళికలు భారత రాజ్యాంగంలో రూపొందించబడ్డాయని,కానీ ఆచరణలో వాటిని అమలు చేయకుండా పాలకులు తుంగలో తొక్కారని రామ్మూర్తి విమర్శించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక స్త్రీ కొత్త పురోగతిని సాధిస్తున్నప్పటికీ గత కాలపు పితృస్వామ్య వ్యవస్థ లో ఆధిపత్య ధోరణి నుంచి మహిళలకు పూర్తిగా విముక్తి లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మహిళా సాధికారత కోసం,వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేసిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లను మహిళలు మర్చిపోకూడదన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని మహిళలు ముందుకు వెళ్లాలని,అందుకే కెవిపిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతులను ఘనంగా నిర్వహించాలని సంకల్పించడం జరిగిందన్నారు. సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు,సీనియర్ పాత్రికేయులు జిన్న లచ్చయ్య,కెవిపిఎస్ సభ్యులు నందిపాటి నవీన్, చింత వెంకటేష్,జినక సుజాత,జిన్న ఉపేంద్ర సోమయ్య,మహేశ్వరి,గంగ, జ్యోతి,తదితరులు ఉన్నారు.

## మానుకోటతో ఆత్మీయ అనుబంధం




### - గుడుంబా నిర్మూలనకు విశేష పోరాటం
### - నాటి స్మృతులను గుర్తుచేసుకున్న ఏఐజీ ఎస్పీ నాగరాజు
### - నాగరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల ఐజేయూ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు షేక్ సత్తార్ పాషా,ఎండీ రియాజ్ పాషా

మరిపెడ,మార్చి 06,మేజర్ న్యూస్(సూర్య):మానుకోట జిల్లాతో తనది ప్రత్యేక అనుబంధమని, మహబూబాబాద్ డీఎస్పీగా విధులు నిర్వహించిన కాలంలో గుడుంబా రహిత ప్రాంతంగా మార్చేందుకు పోరాటం చేశామని హైదరాబాద్ ఏఐజీ ఎస్పీ నాగరాజు గుర్తు చేసుకున్నారు.గురువారం ఆయన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్తూ మార్గమధ్యంలో మరిపెడ ఆర్ అండ్ బీ అతిథి గృహంలో కాసేపు బస చేశారు. గురువారం ఎస్పీ నాగరాజు జన్మదినం కావటంతో ఆయనకు టీయూడబ్ల్యూజే ఐజేయూ మరిపెడ మండల అధ్యక్షుడు షేక్ సత్తార్ పాషా(సూర్యా స్టాఫర్),ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహ్మద్ రియాజ్ పాషా(ప్రజాతంత్ర) కమిటీ సభ్యులు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ నాటి విధి నిర్వహణకు సంబంధించిన జ్ఞాపకాలను జర్నలిస్టులతో పంచుకున్నారు.నెట్ వర్క్ అంతగా లేని ఆనాడు ఈ ప్రాంతంలోని సారాయి మహమ్మారిని తరిమేందుకు 180కి. మీ బైక్ ర్యాలీ తీసి తండాల్లో, గ్రామాల్లో ప్రజలకు చైతన్యం కల్పించినట్లు గుర్తు చేశారు.రానున్న రోజుల్లో మానుకోటలోనే ఉంటూ ఇక్కడి ప్రజల అభ్యున్నతికి, ప్రాంతా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.రానున్న కాలంలో తాను సమాజ సేవకు,ప్రజా సేవకు అంకితమవుతానని స్పష్టం చేశారు.ఎస్పీని సత్కరించిన వారిలో టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా సభ్యులు షేక్ అక్తర్ పాషా(ప్రజాజ్యోతి), యూనియన్ ప్రధాన కార్యదర్శి మచ్చ రాజేష్(ఆంధ్రప్రభ),ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శులు పోతుల గోవర్ధన్(మన తెలంగాణ),మెరుగు సంజీవ(రాజ్ న్యూస్), యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి జిన్న లచ్చయ్య(నవ తెలంగాణ), ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారు పసునూటి వేణు గోపాల్ (సాక్షి రూరల్),ప్రెస్ క్లబ్ సభ్యులు మాలోతు తిరుపతి(సూర్య), తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి



పెద్దవంగర, మార్చి 6, (సూర్య న్యూస్)మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామానికి చెందిన తుప్పతూరి స్వరూప -సోమయ్య దంపతుల ఏకైక కుమారుడు సందీప్-బిందు వివాహ మహోత్సవం పెద్దవంగర సాయి గార్డెన్ జరగగా ఈ వివాహ వేడుకలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నెమరుగొమ్ముల వేణుగోపాలరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కేశబోయిన కుమారస్వామి, గంగాధర్, నాయకులు వెంకట్ రాములు, భాస్కర్,బొల్లు ఊశయ్య, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపూసపల్లి జడ్పీ హైస్కూల్ ను సందర్శించిన ఏఎంవో ఆజాద్ చంద్రశేఖర్..



కేసముద్రం, మార్చి 6, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం, తాళ్లపూసపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ను జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఆజాద్ చంద్రశేఖర్ గురువారం సందర్శించా రు. ఈ సందర్భంగా ఏఎంఓ ఆజాద్ చంద్రశేఖర్ పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ, తరగతి ప్రీ ఫైనల్ పరీక్షల నిర్వహణ తీరును పాఠశాల ప్రధానోపాధ్యా యులు కోట కనకయ్యతో కలిసి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఏఎంఓ ఆజాద్ చంద్రశేఖర్ మాట్లాడుతూ 10వ, తరగతి వార్షిక పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రీ ఫైనల్ పరీక్షలు దోహదపడ తాయని తెలిపారు. ప్రీ ఫైనల్ పరీక్షలలో వచ్చిన సందేహాలను ఆయా సబ్జెక్టుకు సంబంధించిన ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోని,వార్షిక పరీక్షలలో అగ్రశ్రేణి ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైభవం గా వీరభద్రునికి పవళింపుసేవా



కురవి మార్చి 6,మేజర్ న్యూస్ (సూర్య ):శ్రీ భద్రకాళి సమేత వీరభద్రుడి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా 10వ రోజు గురువారంహో రాత్రి స్వామివారి పవళింపు సేవా కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. భద్రకాళి, వీరభద్రుడికి వస్త్రాల సమర్పణ, బ్రహ్మముడి, ఫలదానం, వంటి పదహారు పూజా కార్యక్రమాలతో స్వామివారి పవళింపు సేవ కొనసాగింది.హోమవేద పండితులు, అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.హకార్యక్రమం లో మహబూబాబాద్ డి ఎస్ పి తిరుపతి రావు మహబూబాబాద్ రూరల్ సి ఐ సర్వయ్య దంపతులు,భక్తులు పాల్గొన్నారు.

# కొత్తగూడ మండల కేంద్రం లో ఘనంగా జాతీయ ఎస్ టి కమిషన్ సభ్యుడు జాటోత్.హుస్సేన్ నాయక్ గారి జన్మదినోత్సవ వేడుకలు.






కొత్తగూడ మార్చి 06 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడ మండల కేంద్రం లో బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ.నవీన్ నాయక్ ఆధ్వర్యంలో జాతీయ ఎస్ టి కమిషన్ సభ్యుడు జాటోత్. హుస్సేన్ నాయక్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా బీజేపీ నాయకులు తో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్బంగా బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ.నవీన్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లోని మచర్ల లో ఒక సామాన్య వ్యవసాయ రైతు కుటుంబంలో పుట్టిన హుస్సేన్ నాయక్ గారు ఎంతో కష్టపడి ఎదిగి,పుట్టిన గడ్డకు సేవ చెయ్యాలని,ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలని రాజకీయాలకు వచ్చి మహబూబాబాద్ జిల్లా లో బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేసి, భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి ఆశీర్వాదం తో జాతీయ ఎస్ టి కమిషన్ సభ్యులు గా నియమితులై దేశ వ్యాప్తంగా గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తున్నారని, గిరిజన జాతి ప్రజల అభివృద్ధి కై కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు తోటకూరి. మధు, బోనాల. ప్రవీణ్ చారి, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు వజ్జ. రవి, మండల నాయకులు బోడ.సుమన్ నాయక్, వెలుబెల్లి బూత్ అధ్యక్షులు బబ్లు,ఇంచాగుడం బూత్ అధ్యక్షులు శ్రీకాంత్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నడికుడ మల్టీపర్పస్ భరత్ ఎవరు...?



### ఎమ్మెల్యే లెటర్ ఉంటే ఎవరిపైన నైనా జీతం పొందవచ్చా..!
### అవినీతి అక్రమాలు ఆలస్యంగా ఒక్కొక్కటిగా వెలుగులోకి....
### ఈ అవినీతి అధికారిపై ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలి..
### నడికుడ మండల మాజీ సర్పంచ్ లు డిమాండ్
### అవినీతి అధికారిపై ఎమ్మెల్యేకు డిపిఓ కు వినతి పత్రాలు అందజేసిన పంచాయతీ అధికారులు. .

నడి కూడ మార్చి 6 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండల పరిషత్ అధికారి అవినీతి బాగోతం ఆలస్యంగా ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. నడికుడ మండల కేంద్రంలో గ్రామసభ తీర్మానాలు లేకుండా ఎమ్మెల్యే లెటర్ ఉంది .అంటూ నన్ను మల్టీపర్పస్ వర్కర్లను ఎవరినైనా పెట్టుకోమని చెప్పాడంటూ పంచాయతీ కార్యదర్శులను భయబ్రాంతులకు గురిచేసి భరత్ అనే వ్యక్తిపై నడి కూడ మండల కేంద్రంలో మూడు నెలలు పారిశుధ్య కార్మికుడిగా పనిచేసినట్లు జీతభత్యాలు మండల పంచాయతీ అధికారి ప్రభుత్వ ఖజానా కాజేసి తీసుకుంటున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది . ఈ భరత్ అనే వ్యక్తి స్వయానా మండల పంచాయతీ అధికారి తమ్ముడు అదే కాకుండా మండలంలోని నార్లపురం గ్రామంలో కూడా ఎలాంటి గ్రామసభ తీర్మానాలు లేకుండా తన బంధువు మల్టీపర్పస్ వర్కర్ గా భరత్ అనే వ్యక్తి పై రెండు నెలలు జీతభత్యాలు మండల పంచాయతీ అధికారి తీసుకోవడం జరిగింది. ఇవే కాకుండా గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ కేంద్ర రాష్ట్ర నిధులు రావడంతో గత మాజీ పాలకులకు రావాల్సిన బిల్లులలో చేతివాటాన్ని ప్రదర్శించి డబ్బులు దండుకొని చెక్కులు అందజేశారని మాజీ సర్పంచ్ల నోటా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదే కాకుండా దసరా పండుగ సంబంధించిన పనులు గ్రామాలలో మండల పంచాయతీ అధికారి కాంట్రాక్టర్ అవతారం ఎత్తి పనులు చేపట్టి మాజీ సర్పంచ్ల పెండింగ్ బిల్లులు చెల్లించక ముందుకే అతడు చేసిన బిల్లులు కార్యదర్శులపై ఒత్తిడి చేసి తీసుకోవడం జరిగిందని పలు గ్రామాల మాజీ సర్పంచులు ఆరోపణ చేస్తున్నారు




అదేవిధంగా నడికుడ మండల కేంద్రంలో గత ఐదు నెలలుగా సంఘాల రాజు అనే వ్యక్తి మల్టీ పర్పస్ వర్కర్ గా పనిచేస్తున్న ఆన్లైన్ కాలేదు అంటూ జీతభత్యాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని రాజు ఆవేదన వ్యక్తం చేశారు ఇవన్నీ అవినీతికి పాల్పడడానికి మండల పంచాయతీ అధికారి గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్ కావడమే ముఖ్య కారణం. అందులో ఎమ్మెల్యే పేరు వాడుకుంటూ ఎమ్మెల్యే పేరును బదనం చేయడమే లక్ష్యంగా కంకణం కట్టుకున్నట్లు కనపడుచున్నది. ఇన్చార్జి ఎంపీడీవో మండల పంచాయతీ అధికారి ఒత్తిడి తట్టుకోలేక గ్రామాల పంచాయతీ అధికారులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కి మరియు జిల్లా పంచాయతీ అధికారికి అవినీతి బాగోతంపై వినతి పత్రాలు అందజేసి మోర పెట్టుకోవడం జరిగింది. మండల పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూఎమ్మెల్యే చుట్టం అంటూ మండల పంచాయతీ అధికారి చేతన్ కుమార్ రెడ్డి పంచాయతీ కార్యదర్శు లను ఒత్తిడి చేసి ఎలాంటి గ్రామసభ తీర్మానాలు లేకుండా మల్టీ పర్పస్ వర్కర్ల జీతభత్యాలు తీసుకొని అవినీతి అక్రమాలకు పాల్పడి మళ్ళీ ఇప్పుడు పంచాయతీ కార్యదర్శులపై బురద జల్లుతూ ఆరోపణలు చేస్తున్నారని మేము చేయని తప్పుకు మాపై నిందలు వేస్తూ జిల్లా అధికారులకు లేనిపోని ఆరోపణలు చేస్తున్న మండల పంచాయతీ అధికారి పై చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యేకు జిల్లా పంచాయతీ అధికారికి వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు.

# హసన్‌పర్తి లో భారతీయ జనతా పార్టీ నాయకుల సంబరాలు



హసన్పర్తి, మార్చి 6, మేజర్ న్యూస్ (సూర్య).ఉమ్మడి కరీంనగర్–నిజామాబాద్–ఆదిలాబాద్ –మెదక్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్క కొమురయ్య, డాక్టర్ చిన్నమైల్ అంజి రెడ్డిలు విజయం సాధించిన సందర్భంగా గురువారం హసన్పర్తి పార్టీ కార్యాలయంలో సంబరాలు జరుపుకొని స్వీట్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ వేడుకలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, రైల్వే బోర్డ్ మెంబర్ దాసరి రాజు, హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి,సీనియర్ నాయకులు దాది మధుసూదన్, గంట సత్యం, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడు సుమన్,మాజీ మార్కెట్ డైరెక్టర్ చెకిలం రాజేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు గుర్రాల చంద్రమౌళి, శీలం బిక్షపతి,యాటకాయల రమేష్, శంకర్, వేణు చారి, కోయడ రాజు, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు కుంబర్కర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మధుసూదన్ రెడ్డి.



పరకాల రూరల్ మార్చి 6 మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కేంద్ర రాష్ట్ర అధికార పార్టీలపై బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపొందిన శ్రీపాల్ రెడ్డి మొదటిసారిగా హనుమకొండ జిల్లా పిఆర్టియు కార్యాలయం వచ్చిన శుభ సందర్భంగా పరకాల మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మండల వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## దిపక్ జాన్ ను కలిసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు



వరంగల్ టౌన్, మార్చి 6 ,మేజర్ న్యూస్ సూర్య, నగరంలోని 14 డివిజన్ ఏనుమాముల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ గురువారం హైదరాబాద్ లో తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షుడు సౌరం చిన్ని, సౌరం ప్రభాకర్, సౌరం అభిలాష్, కోగిల సుధాకర్ యూత్ నాయకుడు తోట రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణాను చేస్తున్న నిందితుడి పట్టివేత

### -రూ.5,05,100/- విలువ గల 10 కిలోల 102 గ్రాముల గంజాయి మరియు ఒక సెల్ ఫోన్ స్వాధీనం



మహబూబాబాద్ సూర్య జిల్లా ప్రతినిధి, మార్చి 6,మేజర్ న్యూస్ (సూర్య ): గంజాయి అక్రమ రవాణాను చేస్తున్న నిందుతుడి పట్టుకొని రూ.5,05,100/- విలువ గల 10 కిలోల 102 గ్రాముల గంజాయి మరియు ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.సర్వయ్య తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ గురువారం మధ్యాహ్నం 03:30 గంటలకు పై అధికారుల ఆదేశాల మేరకు శనగపురం రోడ్డులోని బాలాజీ గార్డెన్ క్రాస్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేయుచుండగా ఒక వ్యక్తి బ్యాగ్ తో అనుమానాస్పదంగా తిరుగుతుండంగా అతని అపి మాట్లాడే క్రమంలో అతను పారిపోతుండగా అతనిని పట్టుకొని ఎందుకు పారిపోతున్నావని అడగగా అతను భయపడుతూ సరియైన సమాధానం చెప్పకపోవడంతో వెంటనే అతనిని విచారించగా ఒడిశా రాష్ట్రం, గంజాం జిల్లా,బానే మండలం బడఖరిడ గ్రామానికి చెందిన బరున బరడ్ అని తెలి పాడు. అతను సూరత్ లో కూలి పనులు చేయగా వచ్చే డబ్బులు సరిపోక పోవడంతో సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఒడిస్సా నుండి గోపాల్ అనే వ్యక్తి వద్ద నుండి తక్కువ ధరకు 10.102 కేజీ ల గంజాయిని కొని దానిని సూరత్ లో అధిక ధరకు అమ్ముటకు విజయవాడ మీదుగా వెళుతుండగా మహబూబాబాద్ వద్ద ట్రైన్ లో పోలీసులు తనిఖీ చేయుచున్నారని భయపడి మహబూబాబాద్ లో ట్రైన్ దిగి తొర్రూర్ మీదుగా వరంగల్ వెళ్ళుటకు గుర్తు తెలియని ఆటో ఎక్కగా బాలాజీ గార్డెన్ క్రాస్ రోడ్ వద్ద పోలీసులు తనకి చేయుచున్నారని ఆటో దిగి పారిపోయే ప్రయత్నం చేయగా అతని వద్ద నుండి రూరల్ ఎస్సై వి.దీపిక, మరియు తమ సిబ్బంది వి.అశోక్, జి. రవి, వి.ఉమ, బి.బాలరాజ్, ఎన్. లింగారావు,జి.సంతోష్ కుమార్ మరియు జి. కిషన్ అను వారుపై నిందితుడిని రూరల్ పిఎస్ కు తీసుకుని రాగా ఏఎస్ఐ జాకీర్ నిందితునిపై కేసు నమోదు చేశారు.నిందితుని వద్దనుండి 10 కేజీల 102 గ్రాముల గంజాయి మరియు ఒక మొబైల్ ఫోన్ స్వాధీన చేసుకొని నిందితుడిని రిమాండ్ కు తరలించినట్లు రూరల్ సీఐ పి.సర్వయ్య తెలిపారు.చాకచక్యంగా వ్యవహరించి గంజాయిని పట్టుకున్న రూరల్ సీఐ పి. సర్వయ్య, రూరల్ ఎస్ఐఐ దీపిక మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించారు.

# జీవితం జీవించడానికే ఆత్మహత్యల నివారణ సామాజిక బాధ్యత





### ఆత్మహత్యలు వద్దు జీవితం ముద్దు ఆత్మహత్యల నివారణ కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్,పరికిపండ్ల అశోక్

కొత్తగూడ, మార్చి 06 (మేజర్ న్యూస్ (సూర్య ) జీవితం జీవించడానికే, ఆత్మహత్యలకు పాల్పడవద్దని, కష్టాలు ఎదురై నప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని ప్రముఖ సైకాలజిస్ట్ %ం% ఆత్మహత్యలు నివారణ కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ పేర్కొన్నారు.గురువారం రోజున కొత్తగూడ మండలం గుంజేడు ముసలమ్మ జాతరలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వెల్దండి వేణు అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఆత్మహత్యల నివారణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల, సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని, తనకి ఎవరూ లేరనే అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులుమూసుకుపోయినప్పుడు, ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని, ఆ ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే బయటపడతారని తెలిపారు. గత పది సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటివరకు 28 మందిని కాపాడటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలక మారి వెంకటేశ్వర్లు, లైన్స్ క్లబ్ మెంబర్ అనుమాల వెంకటేశ్వర్లు, పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సామల నరసయ్య, విద్యాసంస్థల అధినేత శ్రీనివాస్, విశ్రాంత ఆచార్యులు ముల్కా కృష్ణమూర్తి, బొమ్మ వెంకటేశ్వర్లు, భరత్, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాలలో ముందున్న మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలి



### టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి సంఘ శ్రీనివాస్ అంతర్జాతీయమహిళాకార్మిక దినోత్సవసదస్సుకు అధిక సంఖ్యలో మహిళలు హాజరు కావాలి

నెల్లికుదురు మార్చి 6మేజర్ న్యూస్(సూర్య) అన్ని రంగాలలో ముందున్న మహిళలకుప్రభుత్వం సమాన అవకాశాలు కల్పించాలని టి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శిసంఘ శ్రీనివాస్ అన్నారు.గురువారం మండలంలోనినరసింహుల గూడెంపాఠశాలలో టిపిటిఎఫ్ మండల కార్యదర్శి బి శ్రీనివాస్ అధ్యక్షతననిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి సంఘ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ1857 మార్చి 8న పని గంటలు తగ్గించాలని,పనిచేసే చోట కనీస సౌకర్యాలుకల్పింపించాలని జరిగిన పోరాటంలో మహిళలు ప్రధాన పాత్ర పోషించి విజయం సాధించారనిఅన్నారు.మహిళల ప్రాధాన్యతను గుర్తించిన టిపిటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా శాఖ అంతర్జాతీయ మహిళా కార్మిక దినోత్సవం సందర్భంగా మార్చి 8నటి పి టి ఎఫ్ భవనంలో ఏర్పాటు చేసే సదస్సుకు అధిక సంఖ్యలో మహిళలు తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోకే పద్మావతి,హరినాథ్,మమత తదితరులు పాల్గొన్నారు.

# కొత్త గ్రామపంచాయతీ లలో ఫీల్డ్ అసిస్టెంట్లు ను నియమించాలి



వ్యవసాయ కార్మిక సంఘం
మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న

కేసముద్రం, మార్చి 6, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలంలో నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులు నిర్వహించేందుకు ఫీల్డ్ అసిస్టెంట్లు లేనందున గ్రామాలలోని నిరుపేద కుటుంబాలు గ్రామీణ ఉపాధి హామీ పనులు లేక ఇబ్బందులు పడుతు న్నారని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించాలని డిమాండ్ చేస్తూ గురువారం వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న ఎంపీడీవో క్రాంతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ..ఉపాధి హామీ పనులు 200 రోజులు పని కల్పించి రోజువారి కూలీ 600 రూపాయలు ఇవ్వాలని, మున్సిపల్ పరిధిలోని గ్రామాల్లో కూడా ఉపాధి హామీ పనులు చేపట్టాలని పని ప్రదేశంలో కార్మికులకు ఉపాధి హామీ చట్టంలో పొందుపరిచిన సౌకర్యాలు కల్పించాలని, జాబ్ కార్డు లేని కార్మికులకు జాబ్ కార్డులు ఇవ్వాలని, ఫీల్డ్ అసిస్టెంట్లు అకాల మృతి చెందిన గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్ ను నియమించా లని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చాగంటి కిషన్, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం కోసం సీఎం వద్దకు పాదయాత్ర

### తన కొడుకు చావుకు కారకులను శిక్షించాలని నిరసన
### గత కొన్ని రోజులుగా వంగర పోలీస్ స్టేషన్ ఎదుట దీక్ష

భీమదేవరపల్లి, మార్చి 06(మేజర్ న్యూస్ సూర్య):తన కొడుకు చావుకు కారకులను న్యాయ విచారణ చేసి శిక్షించాలని తల్లిదండ్రులు గురువారం ముఖ్యమంత్రి వద్దకు పాదయాత్రగా బయలుదేరారు. వారిని ముల్కనూర్, వంగర పోలీసులు అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రంగయ్యపల్లి గ్రామానికి చెందిన ఆషాడపు దశరథం కొడుకు రాజేష్ 2018 లో అదే గ్రామంలో ఓ పెళ్లి బారత్ లో డ్యాన్స్ చేస్తూ మృతి చెందాడు. తన కొడుకు విష ప్రయోగంతో చనిపోయాడని, నిందితులను శిక్షించాలని అప్పటి నుంచి పోలీసుల చుట్టూ తిరుగుతున్నాడు. గత కొన్ని రోజులుగా దశరథం దంపతులు వంగర పోలీస్ స్టేషన్ ఎదుట ఫ్లెక్సీతో నిరసన దీక్ష చేస్తున్నారు. కాగా గురువారం న్యాయం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు బ్యానర్ తో కాలినడకన హైదరాబాద్ కు బయలుదేరారు. మండలంలోని రాంనగర్ వద్దకు వెళ్లగానే ఎల్కతుర్తి సిఐ పులి రమేష్,



ముల్కనూర్, వంగర ఎస్ఐ లు సాయిబాబు, దివ్య వారిని అడ్డుకొని వంగర పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్కడ నుంచి బైండోవర్ చేసేందుకు తహసిల్దార్ ఆఫీస్ కు తరలించగా మరోసారి పాదయాత్ర చేస్తూ వెళ్ళనని లిఖిత పూర్వకంగా వారికి రాసిచ్చాడు.

# గంజాయి పట్టివేత





### ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ పరారీలో మరికొందరు..
### 1,42,000 విలువ చేసే గంజాయి స్వాధీనం..

నడి కూడ మార్చి 6 మేజర్ న్యూస్ సూర్య: నడి కూడ మండలం చర్లపల్లి గ్రామంలో గురువారం పోలీస్ పెట్రోలింగ్ లో భాగంగా ఎస్సై రమేష్. హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్. కానిస్టేబుల్స్ రాజయ్య. దేవేందర్. రామకృష్ణ. పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండగా చర్లపల్లి బస్టాండ్ వద్దకు చేరుకోగా రెండు టూ వీలర్లపై నలుగురు వ్యక్తుల వస్తు పోలీస్ వాహనాన్ని చూసి అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనాలను వెనక్కి తిప్పుకొని పారిపోతున్న క్రమంలో ఒక ద్విచక్ర వాహనం పై ఉన్న వారిని పట్టుకోగా ఒక ద్విచక్ర వాహనంపై ఉన్నవారు పరారు కావడం జరిగింది దొరికిన వారి వద్ద రెండు కిలోల ఎనిమిది వందల 40 గ్రాములు 1,42,000 విలువచేసే గంజాయి లభించడం జరిగింది వారి వద్ద ఉన్న ద్విచక్ర వాహనాన్ని సెల్ఫోన్ మరియు ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు సీఐ క్రాంతి కుమార్ తెలిపారు నిందితుల వివరాలు పప్పుల్ బాలయ్య వయస్సు 25 ఒడిస్సా రాష్ట్రానికి చెందిన వ్యక్తి



ముదిగొండ ప్రశాంత్ వయస్సు 23 భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన వ్యక్తులను అరెస్టు చేయడం జరిగింది పరారీలో ఉన్న వారిని త్వరలోనే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుందని సిఐ క్రాంతి కుమార్ తెలిపారు తెలిపారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కీర్తి రెడ్డి



శాయంపేట, మార్చి 6, మేజర్ న్యూస్ సూర్య : శాయంపేట మండల నరసింహుల పల్లె గ్రామానికి చెందిన గడ్డం పద్మ మల్లయ్య ల కుమారుడు నాగరాజు నాగ శృతి ల వివాహ మహెూత్సవం కామారెడ్డి పల్లెలో జరగగా వివాహ మహెూత్సవానికి బిజెపి తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ, నాయకులు సుమన్,ఎర్ర రాకేష్ రెడ్డి, తదితరులున్నారు.

### కాంగ్రెస్ పార్టీ నాయకుడి దశ దిన కార్యక్రమనికి,హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



కొత్తగూడ, మార్చి 06 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కీర్తి నారాయణ ఇటీవల కాలం చేశారు. వారి దశదిన కార్యక్రమానికి.తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ గ్రామీణ అభివృద్ధి స్త్రీ %ఌ% శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య సూచనలు మేరకు.దశదిన కార్యక్రమానికి హాజరై వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కీర్తిఅనిల్,ను కాంగ్రెస్ పార్టీ నాయకులుపరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బొల్లు రమేష్, మాజీ ఎంపీటీసీ హలవత్ సురేష్, కాంగ్రెస్ పార్టీ యువజన ఉపాధ్యక్షులు చొప్పరి కుమార స్వామి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కార్యవర్గ సభ్యులు సిరబోయిన కళ్యాణ్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకులు కట్రోజ్ బిక్షపతి, సోలం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ పోచంపల్లి



నడికుడ మార్చి 6 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండలం వరికోల్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మాజీ ఎంపీటీసీ గడ్డం కొమరయ్య మృతి చెందడం జరిగింది గురువారం గ్రామ ముద్దుబిడ్డ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి స్వగ్రామానికి వెళ్లి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి కొమురయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలియజేశారు వీరి వెంట గ్రామ మాజీ సర్పంచ్ గ్రామ మాజీ ఎంపిటిసి బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాడిచెట్టు పైనుండి జారిపడ్డ గీత కార్మికుడికి తీవ్రగాయాలు



నడికుడ మార్చి 6 మేజర్ న్యూస్ సూర్య:నడి కూడ మండలం రాయపర్తి గ్రామానికి చెందిన మార్గ సమ్మయ్య వయస్సు 48 వృత్తి రీత్యా గౌడ కులస్తుడైన సమ్మయ్య రోజు మాధురిగానే గురువారం సాయంత్రం తాడిచెట్టు ఎక్కి దిగుతున్న సందర్భంలో ప్రమాదవశాస్తు మోకు జారడంతో చెట్టు పై నుండి కింద పడడంతో కాళ్ళకి చేతులకి తీవ్రమైన గాయాలు కావడంతో తోటి గౌడ సంఘం సభ్యులు రాయపర్తి గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు మార్క తిరుపతి సమ్మయ్య గౌడ్ ని హుటాహుటిన పరకాల ఆస్పత్రికి తరలించడం జరిగింది. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు మార్క తిరుపతి మాట్లాడుతూ... తాటి చెట్టు పైనుండి పడి తీవ్ర గాయాల పాలైన మార్క సమ్మయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల మాజీ బీఆర్ఎస్ అధ్యక్షుడు జాటోతు హరీష్ నాయక్



కేసముద్రం, మార్చి 6, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు జాటోత్ హరీష్ నాయక్ గురువారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ ను మర్యాదగా పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి,శాలువతో సత్కరించి, మిఠాయితినిపించి,పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని జాటోత్ హరీష్ నాయక్ ఆకాంక్షించారు.

# సొంతింటి కలను నిజం చేస్తుంది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.









## -పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.

సంగెం,మార్చి 06 (మేజర్ న్యూస్ సూర్య )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలనలో నిజం చేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.గురువారం సంగెం మండలం కేంద్రం షాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళకు ముగ్గుపోసి,భూమిపూజ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....సొంతింటి కల సహకారం కోసం ప్రజలు పదేళ్లుగా ఎదురు చూశారని, ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల ఇళ్ల నిర్మాణానికి, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తుందన్నారు. బడుగు వర్గాల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇల్లు అని, వీటి పట్టాల పేరు మహిళల పేరు మీదనే ఉంటాయని అన్నారు.పనులు జరుగుతున్న క్రమంలో నిధులు విడుదల చేయడం జరుగుతుందని త్వరగా పనులు పూర్తిచేయాలని లబ్ధిదారులకు తెలియజేశారుఅర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజురుచేస్తామని ఇండ్ల కోసం ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు అవుతాయన్నారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ డపింగ్ యార్డ్ ను వెంటనే తరలించాలి- జంగా రాఘవరెడ్డి





కాజీపేట మార్చి 06 మేజర్ న్యూస్ (సూర్య) రాంపూర్ మడికొండ గ్రామాల మధ్యలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ వలన రెండు గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్న పేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగారాజు, హన్మకొండ అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డికి రిప్రజెంటేషన్ ఇచ్చిన తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి. రాంపూర్ డంపింగ్ యార్డ్ పొగ వల్ల వచ్చే వాయుకాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలను రక్షించాలని, త్వరగా పరిష్కారం చూపేందుకు చొరవ చూపాలని ఎమ్మెల్యేలను జంగా రాఘవ రెడ్డి కోరారు. హన్మకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ, రాంపూర్ గ్రామాల మధ్య వెలిసిన డంపింగ్ యార్డ్ పొగతో శ్వాస తీసుకోవడంలో ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని. దీని ద్వారా వచ్చే పొగ వలన ఉదయం 8 గంటలు అవుతున్న కూడా మడికొండలో రోడ్డు మీద వాహనాలు కనిపించకపోవడంతో రోడ్డు ప్రమాదాలకు గురి అవుతున్నారని, ఈ పొగతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ డంపింగ్ యార్డు ఇక్కడ నుండి వీలైనంత త్వరగా తరలించాలని రెండు గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారని తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి ఎమ్మెల్యేలకు రాసిన లేఖ లో పెర్కొన్నారు. డంపింగ్ యార్డును జనావాసాలకు దూరంగా తరలించాలంటూ వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేట్‌లోని స్థానికులు పలు మార్లు ఆందోళనల ద్వారా డిమాండ్ చేశారని జంగా రాఘవ రెడ్డి పెర్కొన్నారు. ఈ డంపింగ్ యార్డు వల్ల చుట్టు పక్కల గ్రామాల ప్రజలు అనారోగ్యానికి గురి కావాల్సి వస్తుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు మండలాల ప్రజలు క్యాన్సర్ భారిన పడుతున్నారని, భూగర్భజలాలు కూడా పూర్తిగా కలుషితమౌతున్నాయని, ఈ పరిస్థితి పూర్తిగా మానవాళికి, పశు పక్షాధులకు తీవ్ర నష్టనికి దారి తీయకముందే జిల్లా యంత్రాంగం కదలి పరిష్కారం చూపాలని జంగా రాఘవరెడ్డి రిప్రజెంటేషన్ లో పేర్కొనడం జరిగింది.

## కురవి వీరభద్రుని దర్శించుకున్న ఏఐజి నాగరాజు



కురవి మార్చి 6,మేజర్ న్యూస్ (సూర్య ):కురవిలోని శ్రీభద్రకాళిసమేత వీరభద్ర స్వామివారి ఆలయంలో ఏ ఐ జి (డి జి పి కార్యాలయం అడ్మిన్) డుంగ్రోతు నాగరాజు తన జన్మదినం సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వాహించారు. కార్యక్రమం లో పలువురు రాజకీయ ప్రముఖులు, అభిమానులు పాల్గొని ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి.




**-విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం.**

**-ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతిబసు.**

కురవి మార్చి 06 మేజర్ న్యూస్(సూర్య )కురవి మండల కేంద్రంలోని శిథిలావస్థలో ఉన్న హైస్కూల్ ని కూల్చివేసిన స్థలంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతిబసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని హైస్కూల్ ముందు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ..కురవి మండలంలోని మారుమూల ప్రాంతాలలో చదువుతున్నటువంటి విద్యార్థిని, విద్యార్థులు పై చదువులు ఇంటర్మీడియట్ చదవాలంటే మహబూబాబాద్, ఖమ్మానికి జిల్లాలకు దూర ప్రాంతాలకు వెళ్లి చదవలేక విద్యార్థులు చదువులు మధ్యలోనే ఆపేస్తున్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడం లో ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని ఆయన విమర్శించారు. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కురవి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ని ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని అన్నారు .. ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగా కురవి మండల కేంద్రంలోని శిథిలా వ్యవస్థలో ఉన్న జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ ను కూల్చివేశారని ఆయన అన్నారు. హై స్కూల్ 1970 సంవత్సరంలో నిర్మించారని పాఠశాలలో అనేకమంది విద్యార్థులు మంచి పై చదువులు చదివి ఉన్నత స్థాయిలో ఉన్నారని గుర్తుచేసుకున్నారు.. అటువంటి ప్రభుత్వ స్థలంలో ప్రైవేటు కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని కొందరు చూస్తున్నారని ఆయన అన్నారు. వారి ప్రయత్నాలు కొనసాగిస్తే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దశల వారీగా భారీ పోరాటాలు నిర్వహిస్తాం అని ఆయన అన్నారు.
కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కురవి మండల కార్యదర్శి కొలిపాక వీరేందర్ నాయకులు గణేష్,వాసు, వినయ్, మనీష్, రామ్, నందిశ్వర్, వంశీ, అరుణ్, పృధ్వి తదితరులు పాల్గొన్నారు..

## స్పోర్ట్స్ స్కూల్ లో దరఖాస్తు లకు ఆహ్వానం.

## ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు దేశీరాం

కొత్తగూడ మార్చి 06 (మేజర్ న్యూస్ (సూర్య) 2025-2026 విద్యా సంవత్సరానికి గాను మహబూబాబాద్ జిల్లా స్పోర్ట్స్ స్కూల్ నందు గిరిజన సంక్షేమ శాఖ వారు నిర్వహిస్తున్నటువంటి జిల్లా సెలక్షన్స్ కోసం మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కొత్తగూడ నందు గిరిజన బాలురలకు 5వ తరగతిలో మొత్తం 40 సీట్లు కలవని 6వ తరగతిలో 6 సీట్లు కలవని 7వ తరగతిలో ఎనిమిది సీట్లు కలవని 8వ తరగతిలో 6 సీట్లు కలవని 9వ తరగతిలో ఐదు సీట్లు కలవని, పదవ తరగతిలో 16 సీట్లు కలవని ఇట్టి సీట్ల నిమిత్తము తేదీ:17/03/2025 నుండి 23/03/2025 వరకు బ్యాటరీ టెస్టులు నిర్వహించబడునని ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు దేశీరాం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కొత్తగూడ పాకాల మరియు పి ఎం ఆర్ సి మహబూబాబాద్ నందు ఇవ్వగలరని, దరఖాస్తులు ఇచ్చుటకు చివరి తేదీ:15/03/2025. ఎంపిక స్థలము: ఆదర్శ క్రీడా పాఠశాల పాకాల కొత్తగూడా నందు నిర్వహించబడునని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గిరిజన బాలురై ఉండి, ఐదవ తరగతి అడ్మిషన్ కొరకు వయసు 9 నుండి 11 సంవత్సరాలు ఉండవలెనని, నాలుగవ తరగతి చదువుతూ ఉండాలన్నారు. అదేవిధంగా వాటర్ స్పోర్ట్స్ స్కూల్ బోయినపల్లి హైదరాబాద్ నందు 5వ తరగతి కోసం బాలికలకు 20 సీట్లు మరియు బాలురకు 20 సీట్లు కలవని బోయినపల్లి హైదరాబాద్ లో తేదీ:19/03/2025 రోజున సెలక్షన్స్ నిర్వహించబడ తాయన్నారు. ఉమ్మడి జిల్లా గిరిజన బాలుర సెలక్షన్స్ తేదీ: 26/03/2025 నుండి 28/03/2025 మోడల్ స్పోర్ట్ స్కూల్ పాకాల కొత్తగూడ నందు నిర్వహించబడునని అన్నారు. ఇతర ఏవైనా సందేహాలుసమాచారం కొరకు 9492440710 9492440711 8520034964 9866644112 ఫోన్ నెంబర్ లలో సంప్రదించగలరని అన్నారు.

# పేదలకు అండగా జంగా దంపతులు



కాజీపేట మార్చ్ 06 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండలంలోనిబట్టుపల్లి గ్రామానికి చెందిన వల్లాల రత్నాకర్ కుమారుడు అశ్విత్ కృత్రిమ కాలు శాస్త్ర చికిత్స నిమిత్తం వారి తల్లిదండ్రులకు రూ. 50వేల ఆర్థిక సహాయం అందజేసిన తెలంగాణ రాష్ట్ర ఆయిల్ మరియు సీడ్స్ ఉత్పత్తుల కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి-సుజాత దంపతులు. ఈ సందర్భంగా అశ్విత తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ బిడ్డ కు ఆపన్న హస్తం తో ఆదుకొని మా కుటుంబానికి అండగా నిలబడిన గొప్ప దాత్రుత్వం తో మాకు కొండంత ధైర్యాన్ని అందించిన గొప్ప నేత జంగా సుజాత రాఘవ రెడ్డి దంపతులకు ఎల్లప్పుడు రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.